teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

## ఇంటర్ ఫలితాలు విడుదల పై విద్యాశాఖ అధికారి ప్రకటన

ఈ నెల 24న ఫస్టియర్, సెకండియర్ ఫలితాల విడుదల

ఎస్ఎంఎస్ ద్వారా ఫలితాలు పొందుటకు వెసులుబాటు

2

ములుగు | సంపుటి : 02 | సంచిక : 350 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | మంగళవారం | 23 ఏప్రిల్ 2024 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar,Nizamabad, Adilabad.

# కొత్త ఎయిర్ పోర్టు

## మామునూరులో పాత ఎయిర్ స్ట్రిప్ స్థానంలో



రాష్ట్రంలోని 6 ప్రాంతాల్లో విమానాశ్రయాల ఏర్పాటుకు ప్రతిపాదనలు

అదనపు భూమిని కేటాయించిన గత తెలంగాణ ప్రభుత్వం

హెలికాప్టర్ల నుంచి మొత్తం ఏరియాను పరిశీలన

భూ సర్వేకి ఎయిర్‌పోర్ట్ అథారిటీ కసరత్తు



తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో మరో ఎయిర్ పోర్టు అందుబాటులోకి రానుంది. ఈ దిశగా ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా కసరత్తును వేగవంతం చేసింది. ఇంతకీ ఎక్కడో తెలుసా.. వరంగల్ నగరంలోని మామునూరులో. ఔను.. మామునూరులోని పాత ఎయిర్ స్ట్రిప్ స్థానంలో కొత్త ఎయిర్ పోర్టును నిర్మించనున్నారు. దీనికోసం

మిగతా 2 లో



## రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

132 మందికి అవార్డుల ప్రదానం

5 పద్మవిభూషణ్, 17 పద్మభూషణ్, 110 పద్మశ్రీ అవార్డులు అందజేత

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ప్రదానోత్సవం జరిగింది. ఈ ఏడాది జనవరి 25న ప్రకటించిన 132 మందికి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అవార్డులను ప్రదానం చేశారు. ఐదుగురు పద్మవిభూషణ్, 17 మంది పద్మభూషణ్, 110 మందికి పద్మశ్రీ అవార్డులు అందుకున్నారు. సోమవారం సాయంత్రం 6 గంటల నుంచి ఈ అవార్డులను ప్రదానం చేశారు. ఈ ఏడాది పద్మ అవార్డు గ్రహీతలలో 30 మంది మహిళలు ఉన్నారు. అదేవిధంగా విదేశీ, ఎన్ఆర్ఐ, పిఐఓ, ఓసిఐ, కేటగిరీకి

మిగతా 2 లో

# రాముడి పేరుతో రాజకీయాలు ఇంకెంత కాలం

## బీజేపీపై ధ్వజమెత్తిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

## కాంగ్రెస్ జన జాతర సభలో రేవంత్ ఎమోషనల్ స్పీచ్

2018లో ఎన్నికల్లో కొండగల్‌లో నేను ఓడితే మల్కాజ్‌గిరి ప్రజలే నన్ను మళ్లీ ఎంపీగా గెలిపించి నిలబెట్టారని సీఎం రేవంత్ రెడ్డి ఎమోషనల్ కామెంట్స్ చేశారు. సోమవారం మేడ్చల్ నిర్వహించిన కాంగ్రెస్ జన జాతర సభలో ఆయన మాట్లాడుతూ పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం చిన్నాభిన్నమైందని ఆరోపించారు.



మేడ్చల్, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): కల్వకుంట్ల కుటుంబం రూ.లక్షల కోట్లను దొచుకుందని పేర్కొన్నారు. అదేవిధంగా రాముడి పేరు మీద బీజేపీ ఇంకెంత కాలం రాజకీయాలు చేస్తుందోనని ధ్వజమెత్తారు. దేవుడు గుడిలో ఉండాలని భక్తి గుండెల్లో ఉండాలన్నారు. పట్నం సనీతారెడ్డి ముందుగా చేవెళ్లలో నిలబెట్టాలని అనుకున్నామని, అయితే, ప్రజా సమస్యలు తెలిసిన సునీతమ్మను తానే మల్కాజ్‌గిరిలో పోటీలో పెట్టాలని నిర్ణయించానని పేర్కొన్నారు. ఆనాడు మల్కాజ్‌గిరిలో తనను ఎలా ఆదరించారో నేడు సునీతమ్మను కూడా ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.



## 26 వేల ఉద్యోగాలను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు తీర్పు

తీర్పుపై స్పందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ

హైకోర్టు తీర్పుని సవాల్ చేస్తామని ఉద్ఘాటన

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): పశ్చిమ బెంగాల్‌లో 2016 టీచర్ రిక్రూట్‌మెంట్ ద్వారా నియమితులైన 26 వేల మంది ఉద్యోగాలను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తీవ్రంగా స్పందించారు. ఉపాధ్యాయ నియామక ప్రక్రియను పూర్తిగా రద్దు

మిగతా 2 లో



## కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ కోరిన పిటిషనర్ కు జరిమానా

బెయిల్ ఇవ్వాలని దాఖలైన పిల్‌ను వ్యతిరేకించిన కేజ్రీవాల్

పిటిషనర్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం

పిటిషన్‌ను తిరస్కరిస్తూ 75వేలు జరిమానా విధింపు

న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): లిక్కర్ పాలసీ కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ జారీ చేసిన సమన్లను సవాల్ చేస్తూ సీఎం అరవింద్ కేజ్రీవాల్ దాఖలు చేసిన పిటిషన్‌ను ఢిల్లీ హైకోర్టు

మిగతా 2 లో

## మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలు

అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి మెటీరియల్ లేదు



ఏడేళ్లలోపు పడే శిక్ష ఆధారాలకు అరెస్ట్ అవసరంలేదు

కోర్టులో కవిత తరపున లాయర్ల వాదనలు

లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తి : సీబీఐ

మే 2కు తీర్పు వాయిదా వేసిన కోర్ట్

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైల్లో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. తీర్పును జడ్జి కావేరి బవేజ మే 2కు రిజర్వ్ చేశారు. సోమవారం లిక్కర్ స్కామ్‌లో సీబీఐ అరెస్ట్‌లో కవిత బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీ కోర్టులో విచారణ జరుగగా కవిత తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలన్నారు. అరెస్ట్ నుంచి విచారణ వరకు ఎటువంటి మెటీరియల్ లేదన్నారు. ఆధారాలు లేకుండానే అరెస్ట్ చేశారని కోర్టుకు తెలిపారు. ఈడి కస్టడీలో ఉన్నామని సీబిఐ ఎందుకు

మిగతా 2 లో



## సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నివాసంలో ఏసీబీ సోదాలు

ఆదాయానికి మించిన ఆస్తులు నమోదు

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): మహబూబాబాద్ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నివాసంలో అవినీతి నిరోధక శాఖ అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. హనుమకొండలోని ఆమె ఇంటితోపాటు సూర్యాపేటలో నివాసముంటున్న తస్లీమా భర్త ఇంట్లో కూడా తనిఖీలు చేస్తున్నారు. గత నెల 22న లంచం తీసుకుంటూ సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా

మిగతా 2 లో




## యూజీసీ నెట్ జూన్ 2024కు నోటిఫికేషన్ విడుదల

83 సబ్జెక్టుల్లో జేఆర్ఎఫ్, అసిస్టెంట్ ప్రొఫెసర్ లకు దరఖాస్తులు ఆహ్వానం

ఖన్యూ ఢిల్లీ, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): జాతీయ అర్హత పరీక్ష (యూజీసీ నెట్) జూన్ 2024కు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఉన్నత విద్యలో వృత్తి అభ్యాసనలో భాగంగా 83 సబ్జెక్టుల్లో జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్ అసిస్టెంట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్-పీహెచ్‌డీ ప్రవేశం, కేవలం పీహెచ్‌డీలో ప్రవేశానికి అర్హత పరీక్షకు

మిగతా 2 లో

# కొత్త ఎయిర్ పోర్టు

**మొదటి పేజీ తరువాయి**

గతేడాదే తెలంగాణ ప్రభుత్వం అదనపు భూమిని కూడా కేటాయించింది. ఇటీవల ఎయిర్‌పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల టీమ్ ఆ స్థలాన్ని పరిశీలించింది. ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌కు సంబంధించిన హెలికాప్టర్ల నుంచి మొత్తం ఏరియాను పరిశీలించారు. ఇక్కడ కొత్త విమానాశ్రయ నిర్మాణం కోసం ప్రాథమిక భూ సర్వే చేయడానికి ఎయిర్‌పోర్ట్ అథారిటీ కసరత్తును మొదలుపెట్టింది. ప్రస్తుతం వరంగల్ ఎయిర్ స్ట్రిప్‌కు 706 ఎకరాల భూమి ఉంది. ప్రాంతీయ విమానాశ్రయంగా తొలిదశ అభివృద్ధికి కనీసం 400 ఎకరాలను అందించాలని తెలంగాణ సర్కారును ఏఏఐ కోరింది. అందులో భాగంగా 253 ఎకరాలను కేటాయిస్తూ గతేడాది ఆగస్టు 10నే రాష్ట్ర సర్కారు ఉత్తర్వులు జారీ చేసింది. జీఎంఆర్ ఎయిర్‌పోర్టు నిర్మాణం సందర్భంగా 150 కిలోమీటర్ల పరిధిలో మరో విమానాశ్రయం అభివృద్ధి చేయకూడదన్న నిబంధన పెట్టారు. దీంతో వరంగల్‌లో విమానాశ్రయం ప్రారంభానికిగానూ జీఎంఆర్ ఎయిర్ పోర్టు నుంచి అనుమతి అవసరమైంది. ఎందుకంటే వరంగల్ ఎయిర్‌పోర్టు శంషాబాద్‌లోని జీఎంఆర్ ఎయిర్ పోర్టుకు 145 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. వాస్తవానికి తెలంగాణలోని 6 ప్రాంతాల్లో విమానాశ్రయాలు ఏర్పాటు చేయాలని నాలుగేళ్ల క్రితమే ఎయిర్ పోర్ట్ అథారిటీ ప్రతిపాదించింది. మామునూరు (వరంగల్), జక్రాన్‌పల్లి (నిజామాబాద్), ఆదిలాబాద్, బసంత్‌నగర్ (పెద్దపల్లి), కొత్తగూడెం, గుడిబండ (మహబూబ్‌నగర్)ల పేర్లను ప్రపోజ్ చేసింది. దీనిపై 2019లో ఎయిర్ పోర్ట్ అథారిటీ ఆఫ్ ఇండియా ప్రాథమిక అధ్యయనం చేసి ఆరు ఎయిర్ పోర్టుల నిర్మాణానికి సుముఖత వ్యక్తం చేసింది. అయితే అప్పట్లో కేంద్ర పౌర విమానయాన శాఖ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మధ్య సమన్వయం కుదరకపోవడంతో వ్యవహారంలో జాప్యం ఏర్పడింది.

# రాష్ట్రపతి భవన్‌లో పద్మ పురస్కారాల ప్రదానోత్సవం

**మొదటి పేజీ తరువాయి**

చెందిన వారు 8 మంది పద్మ అవార్డులను అందుకున్నారు. మరణానంతరం 9 మందికి పద్మ పురస్కారాలు దక్కాయి. కాగా పద్మ అవార్డుల ప్రదానోత్సవానికి ప్రధాని నరేంద్రమోదీ, ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్‌కడ్, హోంమంత్రి అమిత్‌షాతోపాటు పలువురు కేంద్ర మంత్రులు ఇతర ప్రముఖులు హాజరయ్యారు. భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యానాయుడు, సామాజిక కార్యకర్త బిందేశ్వర్ పాఠక్ తరఫున ఆయన సతీమణి అమోలా పాథక్, కళా రంగానికి అందించిన సేవలకుగాను పద్మా సుబ్రమణ్యం తదితరులు పద్మవిభూషణ్ పురస్కారాలు అందుకున్నారు. బాలీవుడ్ నటుడు మిథున్ చక్రవర్తి, గాయని ఉషా ఉతుప్, ట్రేడ్ %ం% ఇండస్ట్రీ విభాగంలో సీతారామ్ జిందాల్, వైద్య విభాగంలో తేజస్ మధుసూదన్ పటేల్ తదితరులు పద్మ భూషణ్ పురస్కారాలు తీసుకున్నారు. భజన గాయకుడు కలూరామ్ బమానియా, బంగ్లాదేశ్ గాయని రెజ్వానా చౌధరి, టెన్నిస్ ప్లేయర్ రోహన్ బొపన్న తదితరులు పద్మశ్రీ పురస్కారాలు అందుకున్నారు.

# కేజ్రీవాల్ కు మధ్యంతర బెయిల్ కోరిన పిటిషనర్ కు జరిమానా

**మొదటి పేజీ తరువాయి**

తిరస్కరించింది. పిటిషనర్‌కు జరిమానా విధించింది. కేజ్రీవాల్ ఆరోగ్య పరిస్థితిని అర్థం చేసుకొని అసాధారణ మధ్యంతర బెయిల్ ఇవ్వాలని న్యాయ విద్యార్థి ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశాడు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి మన్మోహన్, జస్టిస్ మన్మీత్ ప్రీతమ్ సింగ్ అరోరా ధర్మాసనం విచారణ జరిపింది. పిటిషన్‌ను తిరస్కరిస్తూ మధ్యంతర బెయిల్‌ను కోరిన పిటిషనర్‌కు రూ.75వేల జరిమానా విధిందించింది. న్యాయ విద్యార్థి అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ కోసం వి ది పీపుల్ ఆఫ్ ఇండియా పేర్కొన్న ఫోర్త్ ఇయర్ చదువుతున్న విద్యార్థి పిల్ దాఖలు చేశాడు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీతో ఈడీ మనీలాండరింగ్ కేసుతో సహా అన్నింట్లో అసాధారణ మధ్యంతర బెయిల్ ఇస్తూ విడుదల చేయాలని కోరారు. అయితే, కేజ్రీవాల్‌కు బెయిల్ ఇవ్వాలని కోరుతూ దాఖలైన పిల్‌ను ఢిల్లీ ముఖ్యమంత్రి స్వయంగా వ్యతిరేకించారు. దీన్ని ఆకస్మిక దాడిగా ఆయన అభివర్ణించారు. కేజ్రీవాల్ తరఫు న్యాయవాది ఈ పిటిషన్‌ను పబ్లిసిటీ లిటిగేషన్ రాజకీయ ప్రేరేపితమన్నారు. కేవలం పబ్లిసిటీ కోసం చేసిందని, పిటిషన్ దాఖలు చేయడానికి పిటిషనర్ ఎవరు, కేజ్రీవాల్ తరఫున సీనియర్ న్యాయవాది రాహుల్ మెహ్రా ప్రశ్నించారు. ఈ సందర్భంగా పిటిషనర్‌పై కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. అంతేకాదు పిటిషన్‌ను తిరస్కరిస్తూ రూ.75వేల జరిమానా విధించింది.

# 26 వేల ఉద్యోగాలను రద్దు చేస్తూ కోల్‌కతా హైకోర్టు తీర్పు

**మొదటి పేజీ తరువాయి**

చేయడం చట్ట విరుద్ధమని మండిపడ్డ ఆమె హైకోర్టు తీర్పుని సవాల్ చేస్తామని ఉద్ఘాటించారు. ఉద్యోగులు కోల్పోయిన వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. ఉత్తర బెంగాల్‌లోని రాయ్‌గంజ్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. 2016 టీచర్ రిక్రూట్‌మెంట్ ద్వారా చేసిన నియామకాలను, ఉపాధ్యాయ నియామక ప్రక్రియను పూర్తిగా రద్దు చేయడం చట్ట విరుద్ధం. ఉద్యోగాలు కోల్పోయిన వారికి అండగా నిలబడతాం. వారికి న్యాయం జరిగేవరకు పోరాడతాం. ఈ తీర్పుని మేము ఉన్నత న్యాయస్థానంలో సవాల్ చేస్తాం. ఉద్యోగాలు కోల్పోయిన వారు అధైర్యపడొద్దు. అయినా కేవలం నాలుగు వారాల్లోపు 8 సంవత్సరాల వేతనాన్ని తిరిగి చెల్లించడం ఎలా సాధ్యమవుతుంది? అని మమతా బెనర్జీ పేర్కొన్నారు. ఉద్యోగాలను రద్దు చేయడంతో పాటు వేతనాన్ని తిరిగి ఇచ్చేయాలన్న కోర్టు ఆదేశాలను తాము కచ్చితంగా సవాలు చేసి తీరుతామని ఆమె పునరుద్ఘాటించారు. ఇదే సమయంలో మమతా బెనర్జీ కేంద్రంలోని బీజేపీపై విరుచుకుపడ్డారు. కొందరు బీజేపీ నేతలు న్యాయవ్యవస్థను, న్యాయమూర్తులను ప్రభావితం చేస్తున్నారని ఆరోపణలు చేశారు. ఇటీవల బీజేపీ నేత సువేందు అధికారి చేసిన వ్యాఖ్యలను ఉటంకిస్తూ సోమవారం కీలక పరిణామం చోటు చేసుకుంటుందని ఆయన చెప్పారని, కోర్టు తీర్పు రాకముందే వారికెలా తెలిసిందంటూ మమతా ప్రశ్నించారు. ఇందుకు సువేందు వెంటనే బదులిస్తూ వివరణ ఇచ్చారు. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలోని తిరుగుబాట్లతో పాటు అనిశ్చిత పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని తాను అలా చెప్పానని చెప్పుకొచ్చారు. ఇదిలావుండగా 2016లో బెంగాల్ ప్రభుత్వం 24,650 ఖాళీలను భర్తీ చేసేందుకు పోటీ పరీక్షలు నిర్వహించింది. ఈ పరీక్షలకు 23 లక్షల మందికి పైగా హాజరవ్వగా 25,753 మందికి అపాయింట్‌మెంట్ లెటర్లు ఇచ్చారు. అయితే ఈ నియామక ప్రక్రియలో అవకతవలు జరిగాయని ఆరోపణలొచ్చాయి. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతా హైకోర్టు 2016 నాటి స్టేట్ లెవల్ సెలక్షన్ టెస్ట్ నియామక ప్రక్రియ చెల్లదని స్పష్టం చేసింది. ఆ నియామకాలను రద్దు చేయాలని ఆదేశించడంతో పాటు ఉద్యోగులు తమ వేతనాల్ని తిరిగివ్వాలని కోర్టు వెల్లడించింది.

# యూజీసీ నెట్ జూన్ 2024కు నోటిఫికేషన్ విడుదల

**మొదటి పేజీ తరువాయి**

దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. మే 10వ తేదీలోగాugcnet.nta.ac.in వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలని, 12వ తేదీలోగా పరీక్ష రుసుము చెల్లించాలని సూచించింది. యూజీసీ గుర్తించిన వర్సిటీ నుంచి జనరల్ విద్యార్థులు పీజీలో 55 శాతం, ఇతరులు 50 శాతం మార్కులతో ఉత్తీర్ణులైన వారు ఈ పరీక్షకు అర్హులుగా పేర్కొంది. పీహెచ్‌డీ కలిగిన వారికి 5 శాతం మార్కుల్లో సడలింపు ఇస్తున్నట్టు తెలిపింది.

**ఈ ఏడాది నుంచి కొత్తగా**

నాలుగు సంవత్సరాల గ్రాడ్యుయేషన్ లేదా 8 సెమిస్టర్ల యూజీ కోర్సును అభ్యసిస్తున్న విద్యార్థుల్లో చివరి సంవత్సరం/చివరి సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు జూన్ నెట్ పరీక్షకు అర్హులుగా యూజీసీ ప్రకటించింది. నాలుగేళ్ల గ్రాడ్యుయేషన్ చేస్తున్న అభ్యర్థులు ఏదైనా సబ్జెక్ట్‌లో నెట్ పరీక్షకు హాజరయ్యే అవకాశం ఇచ్చింది. అంటే, వారు గ్రాడ్యుయేషన్ చేసిన సబ్జెక్టులో మాత్రమే నెట్ పరీక్షకు హాజరుకావాలని ఎటువంటి నిబంధన లేదు. అయితే, అభ్యర్థి నెట్ పరీక్ష సబ్జెక్టుల నుంచి పీహెచ్‌డీ చేయాలనుకుంటున్న సబ్జెక్ట్‌ను ఎంచుకోవాలి.

**ఓఎంఆర్ పద్ధతిలో పరీక్ష**

- యూజీసీ నెట్‌ను ఓఎంఆర్ (పెన్ అండ్ పేపర్) పద్ధతిలో జూన్ 16న నిర్వహిస్తుంది
- ఆబ్జెక్టివ్ విధానంలో రెండు పేపర్లలో కలిపి మొత్తం 300 మార్కులకు పరీక్ష ఉంటుంది
- నెగెటివ్ మార్కుల నిబంధన లేదు
- రెండు పేపర్లలో కలిపి జనరల్ కేటగిరీ అభ్యర్థులు 40 శాతం, ఇతరులు 35 శాతం మార్కులు సాధిస్తే యూజీసీ నెట్‌కు అర్హత సాధిస్తారు
- అసిస్టెంట్ ప్రొఫెసర్, జేఆర్ఎఫ్‌కు కటాఫ్‌ను ఫలితాల తర్వాత ప్రకటిస్తారు
- జనరల్ కేటగిరీ అభ్యర్థులు రూ.1150, ఈడబ్ల్యూఎస్, ఓబీసీ నాన్ క్రిమిలేయర్ రూ.600, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగ విద్యార్థులు రూ.325 పరీక్ష ఫీజు చెల్లించాలి
- దరఖాస్తుల సవరణకు మే 13 నుంచి 15 వరకు అవకాశం ఉంటుంది
- ఆ తర్వాత పరీక్ష కేంద్రాలు, అడ్మిట్ కార్డుల వివరాలను ప్రకటిస్తారు

# ముదిరాజ్ సంఘానికి "నేనే రాజు నేనే మంత్రి" తరహాలో ఓ ప్రభుత్వ ఉద్యోగి

**అతని ప్రమేయంతో కులం నుండి వెలివేయబడ్డ వికలాంగుడు**

**మానసిక ఆందోళనలో కుల బహిష్కరణకు గురైన రవీందర్**

**అధికారులు న్యాయం చేయాలని కోరుతున్న బాధితుడు**

**ప్రభుత్వ ఉద్యోగి మత్స్యశాఖలో సభ్యుడిగా ఉండొచ్చా..**

**శాఖల అధికారులను ప్రశ్నిస్తున్న మెపా ప్రొఫెషనల్స్ తెలంగాణ సభ్యులు**



వరంగల్, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): వరంగల్ జిల్లా దుగ్గొండి మండలం లక్ష్మీపురం గ్రామానికి చెందిన కీసరి ఎల్లయ్య రూరల్ వాటర్ సరఫరా డిపార్ట్మెంట్ లోని మిషన్ భగీరథలో ప్రభుత్వ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నారు. ఈయన ఆ గ్రామానికి చెందిన ముదిరాజ్ కులానికి పెద్దమనిషిగా కూడా వ్యవహరిస్తున్నారు. ఇక్కడ అసలు విషయం ఏమిటంటే అదే గ్రామం లక్ష్మీపురం మత్స్యకారుల సంఘానికి అధ్యక్షుడిగా కీసరి కొమురయ్య అనే అతను ఉన్నాడు. కొమురయ్య పదవి కాలం కూడా ఇటీవలే ముసిందీ. కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవాల్సి ఉండగా అది కూడా తాత్సర్యం చేస్తూ ఉన్నారని ప్రశ్నించిన సానబోయిన రవీందర్ ను గత సం.కాలం నుండి బహిష్కరించడమే కాకుండా కులంలో ఏ కార్యక్రమం జరిగినా రవీందర్ ను పిలవక పోవడంతో వికలాంగుడు అయిన రవిందర్ ఎంతో మానసిక క్షోభకు గురి అవుతూ, తనకి తగిన న్యాయం చేయాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ ) ను సంప్రదించారు. ఈ విషయమై ఎల్లయ్యను పలుమార్లు మెపా సభ్యులు ప్రశ్నించగా దాటవేత దోరణితో వ్యవహరించారని మెపా సభ్యులు తెలియచేశారు. రవీందర్ ఒక వికలాంగుడు అని కూడా చూడకుండా ఈ ఆధునిక కాలంలో ఇలాంటి కుల బహిష్కరణ ఏంటని మెపా సభ్యులు ప్రశ్నిస్తున్నారు. కాగా ప్రభుత్వ ఉద్యోగిగా ఉన్న కీసరి ఎల్లయ్య పైన గతంలో అట్రాసిటీ కేసు కూడా ఉందని సమాచారం. ఇదంతా జరిగినా కూడా లక్ష్మీపురం గ్రామ మత్స్య శాఖకి నేనే రాజు నేనే మంత్రి అంటూ ఒక ప్రభుత్వ ఉద్యోగి వ్యవహరిస్తున్న తీరును చూసి అందరూ ఇదేమి న్యాయం అని అభిప్రాయపడుతున్నారు. ఇతని పైన అటు మత్స్య శాఖ అధికారులు గానీ, రూరల్ వాటర్ సప్లై అధికారులు కానీ తగిన చర్యలు తీసుకోని బాధితుడు రవీందర్ కు తగిన న్యాయం చేయాలని మెపా రాష్ట్ర కమిటీ మరియు బాదితుడు డిమాండ్ చేశారు. ఈ విషయంపై యావత్ ముదిరాజ్ లు, గ్రామ ప్రజలు నివ్వెర పోతున్నారు. ఇలా రవీందర్ ను కుల బహిష్కరణ చేసిన ప్రభుత్వ ఉద్యోగి ఎల్లయ్య పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని మెపా ( ముదిరాజ్ ఎంప్లాయీస్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ తెలంగాణ) వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ మీడియాతో అన్నారు.

**సానబోయిన రవీందర్ ఆవేదన**



నేను ముదిరాజ్ కుల సంఘానికి సంబందించిన పలు అంశాలపై కుల పెద్దను ప్రశ్నించగా గర్వం దెబ్బతిన్న ఆయన ఆధ్వర్యంలో నన్ను గత సంవత్సర కాలం నుండి కుల కార్యక్రమాలకు, కుల సంఘ పాలుకు దూరంగా పెడుతూ కుల బహిష్కరణకు గురిచేశారు, మానసికంగా ఇబ్బందికి గురిచేస్తున్నారు. నా కుటుంబం ఈ సందర్భంలో మానసికంగా తీవ్ర ఆందోళనలో ఉంది. సంబంధిత శాఖ అధికారులు ఈ ఉద్యోగిపై, ఇతకికి సంబందించిన సభ్యత్వ గుర్తిపు సంబంధిత విషయాలపై విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలి.

# సబ్‌రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్ నివాసంలో ఏసీబీ సోదాలు

**మొదటి పేజీ తరువాయి**

ఏసీబీ అధికారులకు పట్టుబడిన విషయం తెలిసిందే. మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన గుండగాని హరీశ్ తన 128 గజాల స్థలానికి రిజిస్ట్రేషన్ కోసం మార్చి నెల మొదటి వారంలో సబ్ రిజిస్ట్రార్ తస్లీమా మహ్మద్‌ను సంప్రదించాడు. ఆమె సూచన మేరకు కార్యాలయ అవుట్ సోర్సింగ్ ఉద్యోగి ఆలేటి వెంకటేశ్‌ను కలువగా ప్రభుత్వ ధర ప్రకారం గజానికి రూ.100 ఉంటుందని, కానీ ఇక్కడ మాత్రం గజానికి రూ.200 చొప్పున ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని వెంకటేశ్ చెప్పాడు. దీంతో హరీశ్ మళ్లీ సబ్ రిజిస్ట్రార్‌ను కలిశాడు. మొత్తం రూ.19,200 ఇస్తేనే రిజిస్ట్రేషన్ చేస్తామని చెప్పింది. వెంటనే ఆయన వరంగల్ ఏసీబీ అధికారులను సంప్రదించాడు. ఒప్పందంలో భాగంగా హరీశ్ గత నెల 22న కార్యాలయానికి వెళ్లి సబ్ రిజిస్ట్రార్ తస్లీమాకు డబ్బులు ఇవ్వబోయాడు. ఆఫీస్‌లో పనిచేసే వెంకటేశ్‌కు ఇవ్వాలని ఆమె సూచించడంతో బాధితుడు హరీశ్ రూ.19,200ను వెంకటేశ్‌కు ఇస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. వెంకటేశ్ వద్ద రూ. 19,200 లతోపాటు అదనంగా 1.72 లక్షలు లభించాయి. కార్యాలయంలో కూడా సోదాలు నిర్వహించారు. తస్లీమాతో పాటు అవుట్ సోర్సింగ్ ఉద్యోగి వెంకటేశ్‌పై కేసు నమోదు చేశారు. అవినీతిని మార్గంగా ఎంచుకొని సేవ పేరుతో ప్రచారం పొందుతున్న మహబూబాబాద్ సబ్ రిజిస్ట్రార్ మహమ్మద్ తస్లీమా నస్రిన్ నైజం బయటపడింది. తస్లీమాకు ఉద్యోగం వచ్చిన తర్వాత ములుగు జిల్లా సబ్ రిజిస్ట్రార్‌గా 12 ఏండ్లు అకడే విధులు నిర్వహించింది. గత ఏడాది బదిలీల్లో భాగంగా మహబూబాబాద్‌కు వచ్చింది. ప్రభుత్వ సెలవులు వస్తే చాలు మహిళలతో కలిసి నాట్లు వేయడం, పత్తి ఏరడం, మిర్చి తెంపడం వంటి కార్యక్రమాలు చేస్తూ సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం చేసుకుంటుంది. కార్యాలయానికి వచ్చే సమయంలో ఆటో, బస్సు, ద్విచక్ర వాహనాల్లో ప్రయాణం చేస్తూ విస్తృత ప్రచారం చేస్తుంది. ఈమె ఒక ట్రస్ట్ ఏర్పాటు చేసి అనాథ పిల్లలకు దుస్తులు పంపిణీ చేయడం, ఎవరైనా మరణిస్తే వారి ఇంటికి వెళ్లి 25 కిలోల బియ్యం బస్తా, నగదు ఇచ్చి ఫొటోలు దిగడం వాటిని సోషల్ మీడియాలో షేర్ చేయడం చేస్తుంటుంది. తస్లీమా మరో కోణంలో రాజకీయ నాయకులకు, ప్రజా ప్రతినిధులతో సెల్ఫీలు దిగుతూ బాబాయ్, తమ్ముడు అంటూ వరుసలు కలిపేస్తుంది. ఏసీబీ అధికారుల దాడుల్లో తస్లీమా అసలు నైజం బయటపడిందంటూ పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు

# ప్రజల సమస్యలే ఎజెండాగా పార్టీలతో కొట్లాడుదాం

**పార్టీ శ్రేణులకు కేటీఆర్పిలుపు**



సిరిసిల్ల, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్) ప్రజల సమస్యలే ఎజెండాగా పని చేద్దామని కాంగ్రెస్, బీజేపీ మోసాలను ఎండగడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కొట్లాడుదామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని తెలంగాణ భవన్‌లో సిరిసిల్ల పట్టణ క్లస్టర్ స్థాయి సమావేశం జరిగింది. సమావేశంలో కేటీఆర్ పాల్గొని, పార్లమెంట్ ఎన్నికలపై పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో చాలాస్థానాల్లో స్వల్ప మెజారిటీ తేడాలో కాంగ్రెస్ విజయం సాధించిందన్నారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్‌పై వంద రోజుల్లోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే విజయావకాశాలు మెండుగా ఉన్నాయని కేటీఆర్ తెలిపారు. కాంగ్రెస్‌కు ఓటు వేయకపోతే ఫ్రీ బస్సు తీసేస్తాం అంటున్నారని దానిపై ప్రజలు ఆలోచన చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ మోసపూరిత హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఐదేళ్లు ఎంపీగా ఉన్న బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిందేమీ లేదన్నారు. ఐదేళ్లలో ఒక్క పాఠశాల, ఒక్క కళాశాల తీసుకొచ్చాడా? ఓ గుడి కట్టాడా? ఒక్క పరిశ్రమనైనా తీసుకువచ్చారా? అంటూ ప్రశ్నించారు. రూపాయి పని చేయని బండి సంజయ్‌కి ఓట్లు అడిగే అర్హత లేదన్నారు. మోదీ పదేండ్ల పాలనలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని తాకాయన్నారు. తెలంగాణకు ఏమి చేయని బీజేపీకి, కరీంనగర్‌కు నయాపైసా పని చేయని బండి సంజయ్‌కి ఓటు ఎందుకు వేయాలో ప్రజల్లో చర్చ పెట్టాలన్నారు. రాష్ట్రంలో 8 నుంచి 10 స్థానాల్లో బీఆర్ఎస్ గెలిచే ఛాన్స్ ఉందని పలు సర్వే సంస్థలు చెబుతున్నాయన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి వినోద్ కుమార్ గెలుపుతో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా మే 10న కేసీఆర్ రోడ్ షో సిరిసిల్లలో ఉంటుందన్నారు. ప్రతి కార్యకర్త తరలివచ్చి విజయవంతం చేయాలన్నారు. కొందరు స్వార్థ ప్రయోజనాల కోసం లబ్ధి పొందిన నాయకులు పార్టీని వీడి వెళ్తున్నారన్నారు. కష్టకాలంలో తన వెంట నిలిచిన నాయకులకు అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. భవిష్యత్‌లో స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం కష్టపడుతానన్నారు. కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై పార్టీలో చేరాలని ఒత్తిడి చేస్తున్నారన్నారు. కాంగ్రెస్‌లో చేరని వారిపై అక్రమ కేసులు పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. ఎవరూ కూడా అధైర్యపడొద్దని అందరికీ అండగా ఉంటానన్నారు.

# ఆర్టీసీ డ్రైవర్ పై ప్రయాణికుడు దాడి

***డిపోలో నిలిచిపోయిన బస్సులు***

***ఘటనపై ఆర్టీసీ అధికారులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు***

వికారాబాద్, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): ఆర్టీసీ డిపోలో బస్సులు నిలిచిపోయయి. డ్రైవర్ పై ప్రయాణికుడు దాడికి దిగినందుకు గాను నిరసనగా డ్రైవర్లు బస్సులు నిలిపివేశారు. వివరాల్లోకి వెళ్తే వికారాబాద్ డిపోలో బస్సు డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్న రాములు అనే వ్యక్తిపై నవాజ్ అనే ప్రయాణికుడు దాడి చేశాడు. బస్సు అలస్యంగా వచ్చిందని నవాజ్ డ్రైవర్, కండక్టర్ ను ప్రశ్నించగా.. భోజనం చేస్తున్నాం.. ఐదు నిమిషాల్లో బయలు దేరుతామని డ్రైవర్, కండక్టర్ చెప్పారు. ఈ క్రమంలోనే ఆగ్రహం తెచ్చుకున్న నవాజ్ డ్రైవర్ రాములు పైకి దాడికి దిగాడు. ఘటనపై తోటి వారు కలగజేసుకుని సర్దిచెప్పారు. ఆర్టీసీ అధికారులు ఘటనపై వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడు నవాజ్ పై చర్యలు తీసుకోవాలని బస్సులు నిలిపి ఆందోళనకు దిగారు డ్రైవర్లు . పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాం కేసు నమోదయ్యిందని ఆర్టీసీ అధికారులు తెలిపారు.

# మహిళగా కవిత బెయిల్‌కు అర్హురాలు

**మొదటి పేజీ తరువాయి**

అరెస్ట్ చేసిందని లాయర్ ప్రశ్నించారు. అరెస్ట్ చెయ్యాల్సిన అవసరం లేదన్నారు. పార్టీకి స్టార్ క్యాంపైనర్ అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నామని రూలింగ్‌లో ఉన్నప్పుడే ఏం చెయ్యలేకపోయామన్నారు. చిదంబరం జడ్జిమెంట్ కవిత విషయంలో సరిపోతుందన్నారు. ఏడేళ్ల లోపల పడే శిక్ష ఆధారాలకు అరెస్ట్ అవసరం లేదన్నారు. అరెస్ట్ సరయిన కారణాలు లేవని కవిత తరపున లాయర్లు వాదనలు వినిపించారు. అయితే కవితకు బెయిల్ ఇవ్వొద్దని సీబీఐ వాదనలు వినిపించింది. కవిత ప్రభావితం చేయగలుగుతారని లిక్కర్ కేసులో కవిత కీలక వ్యక్తిగా ఉన్నారని సీబీఐ తరపు న్యాయవాదలు కోర్టుకు వెల్లడించారు. ఇరువురి వాదనలు విన్న జడ్జి కావేరి బవేజ తీర్పును మే 2కు వాయిదా వేశారు. ఈడీ కేసులో కవిత బెయిల్ పిటిషన్పై వాదనలు ప్రారంభంకానున్నాయి.

# ఇంటర్ ఫలితాలు విడుదల పై విద్యాశాఖ అధికారి ప్రకటన

తెలంగాణ బ్యూరో, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఇంటర్ ఫలితాలు విడుదల పై అధికారి ప్రకటన వచ్చింది. ఈ నెల 24వ తేదీ ఉదయం 11 గంటలకు ఇంటర్ ఫస్టియర్, సెకండియర్ ఫలితాలను ఒకేసారి విడుదల చేస్తామని విద్యాశాఖ అధికారులు ప్రకటించారు. హైదరాబాద్ లో విద్యాశాఖ సెక్రటరీ ఫలితాలు విడుదల చేయనున్నారు. ఈ ఏడాది 9.80 లక్షల మంది విద్యార్థులు ఇంటర్ పరీక్షలు రాశారు.

**తెలంగాణ ఇంటర్ ఫలితాలు**

ఈ ఏడాది ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు తెలంగాణ ఇంటర్ పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షలకు ఈసారి 9,80,978 మంది విద్యార్థులు హాజరయ్యారు. మార్చి 10 నుంచి స్పాట్ వాల్యూయేషన్ ప్రక్రియ చేపట్టారు. ఏప్రిల్ 10 వతేదీన మూల్యాంకనం పూర్తి చేశారు. జవాబు పత్రాలను మూడు సార్లు పరిశీలన చేసి మార్కులు కంప్యూటీకరణ చేశారు. గతేడాది మే 9న ఇంటర్ రిజల్ట్స్ విడుదల చేశారు. ఈసారి ఎన్నికల కారణంగా 15 రోజుల ముందుగానే ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సరం ఫలితాలను ప్రకటిస్తున్నారు. తెలంగాణ ఇంటర్ విద్యార్థులు బోర్డు అధికారిక వెబ్ సైట్ https://tsbie.cgg.gov.in/home.doలో విద్యార్థులు ఫలితాలు చెక్ చేసుకోవచ్చు.

**ఎస్.ఎమ్.ఎస్ ద్వారా ఫలితాలు**

ఇంటర్ 2వ సంవత్సరం ఫలితాల కోసం- TSGEN2 అని 56263 కు SMS పంపండి.

లి వొకేషనల్ ఇంటర్ 2వ సంవత్సరం ఫలితాల కోసం- TSVOC2 అని 56263కి SMS పంపండి.

లి ఇంటర్ 1వ సంవత్సరం ఫలితాల కోసం- TSGEN1 అని 56263 కు SMS పంపండి.

లి వొకేషనల్ 1వ సంవత్సరం ఫలితాల కోసం- TSVOC1 అని 56263కి SMS పంపండి.

తీన్మార్
తెలుగు దినపత్రిక

# గుణపాఠం నేర్వాలి!

వాతావరణ పెనుమార్పులు భూగోళంపై తీవ్రస్థాయిలో ప్రభావం చూపిస్తున్నాయి. మేధావులు, పర్యావరణవేత్తలు నెత్తీనోరూ మొత్తుకుంటున్నా, ప్రపంచ దేశాల మధ్య క్యోటో ప్రోటోకాల్, ప్యారిస్ ఒప్పందం వంటివి ఎన్ని కుదిరినా, వాటి అమలు విషయంలో మాత్రం పాలకులది మొద్దునిద్దరే. వారం రోజుల వ్యవధిలో పత్రికలు వెలుగులోకి తెచ్చిన రెండు ప్రధానమైన సంఘటనలు.. వాతావరణం వికటిస్తే ఎంతటి ఘోర విపత్తులైనా సంభవిస్తాయనడానికి ప్రబల తార్కాణాలుగా చెప్పుకోవచ్చు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వాసులకు మొన్నటి మంగళవారం ఒక పీడకలగా జీవితాంతం గుర్తుండిపోతుంది. మండుటెండలే తప్ప వర్షపు జాడలెరుగని ఈ ఎడారి దేశంలోని పలు నగరాల్లో, మరీ ముఖ్యంగా దుబాయ్ లో కుండపోతగా 24 గంటలపాటు కురిసిన వర్షాలకు ఊరూవాడా ఏకమయ్యాయి. వాగులూ వంకలూ పొంగి ఊళ్లకు ఊళ్లే నీట మునిగే పరిస్థితి పొరుగున ఉన్న ఆసియా దేశాలకు మామూలే. కానీ, ఎడారి ప్రాంతాలుగా పేరొందిన గల్ఫ్దేశాల్లో వర్షాలు పడటం వింతల్లోకెల్లా వింత. మిన్నూమన్నూ ఒక్కటైనట్లు కురిసిన కుండపోత వర్షాలకు రోడ్లే చెరువులైన విపరీత పరిస్థితిని చూసి యుఎఇవాసులే కాదు, ప్రపంచమే దిగ్భ్రాంతి చెందింది. ఏడాదిన్నర కాలంలో కురియవలసిన వర్షమంతా ఒక్క రోజులోనే కురిస్తే పరిస్థితి ఎంత భయానకంగా ఉంటుందో తెలియజెప్పేందుకు యుఎఇ ఉదంతాన్ని ఒక ఉదాహరణగా తీసుకోవచ్చు. మరోవైపు, భౌగోళికంగా గల్ఫ్ దేశాలకు సమీపంలో ఉండే ఆఫ్రికాలో పరిస్థితులు ఇందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయి. యాభై నాలుగు దేశాల సమాహారమైన ఆఫ్రికా ఖండం కరవు కోరల్లో చిక్కుకుని అల్లాడుతోంది.అనేక దేశాల్లో తాగడానికి గుక్కెడు నీళ్లు, తినడానికి గుప్పెడు మెతుకులు లేక ప్రజలు అల్లాడుతున్నారు. మాలి, బుర్కినా ఫాసోవంటి దేశాలను తీవ్రమైన వడగాడ్పులు కుదిపి వేస్తున్నాయి.ఏప్రిల్, మే మాసాల్లో అత్యధిక ఉష్ణోగ్రతలు సహజమే అయినా, ఈసారి మాత్రం ఉష్ణోగ్రతలు మరో 1.4 డిగ్రీల మేర పెరిగినట్లు అంచనా. దక్షిణాఫ్రికా శాసన రాజధాని కేప్ టౌన్‌లో పరిస్థితి కూడా భయానకంగానే ఉంది. గత ఆరేడేళ్లుగా అలముకున్న తీవ్ర వర్షాభావ పరిస్థితులవల్ల చుక్కనీరు కరవై ప్రజల కనీస అవసరాలకు సైతం నీరందించలేని దుస్థితిలో ఏకంగా నీటి వినియోగంపైనే ఆంక్షలు విధించింది అక్కడి ప్రభుత్వం. వాతావరణ మార్పుల కారణంగా ఒక చోట వరదలు సంభవిస్తే, మరోచోట తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొంటాయి. ఈ విషయమై వాతావరణ శాస్త్రవేత్తలు ఎన్నో ఏళ్లనుంచి హెచ్చరిస్తూనే ఉన్నారు. భూతాపానికి ప్రధాన కారణమైన శిలాజ ఇంధనాల వినియోగాన్ని అరికట్టాలంటూ నెత్తీనోరూ మొత్తుకుంటున్నా ఆ దిశగా చర్యలు చేపట్టి లక్ష్యాలను సాధించిన దేశం ఒక్కటైనా లేదంటే పర్యావరణ పరిరక్షణ పట్ల ఆయా దేశాధినేతల చిత్తశుద్ధి ఏపాటిదో అర్థమవుతుంది. యుఎఇలో సంభవించిన వరదలకు మేఘ మథనం కారణమని తొలుత వార్తలు వచ్చినా, వాటిని పర్యావరణ నిపుణులు తోసిపుచ్చారు.

దుబాయ్ తదితర ప్రాంతాల్లో నెలకొన్న అసాధారణ అల్పపీడన ప్రభావమే పలు విడతలుగా కురిసిన కుంభవృష్టికి కారణమని ప్రసిద్ధ పర్యావరణవేత్త జెఫ్ మాస్టర్స్ స్పష్టం చేశారు. ఇలాంటి పరిస్థితులు ఏర్పడటానికి కారణం పర్యావరణ అసమతుల్యతేనని ప్రత్యేకంగా చెప్పనక్కరలేదు. వీటి వలన కరవు కాటకాలు, వరదలు, దావానలం వంటి వైపరీత్యాలు ఏర్పడి ప్రజా జీవనాన్ని అల్లకల్లోలం చేస్తాయి. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఆఫ్రికా దేశాల్లో నెలకొన్న పరిస్థితులకు వాతావరణ పెనుమార్పులే కారణమన్నది నిర్వివాదాంశం. సహజసిద్ధంగా ఏర్పడే తుపానులు, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల నుంచి ఏ దేశానికీ మినహాయింపు లేదు. కానీ, మానవ స్వయంకృతాపరాధాల వల్ల సంభవిస్తున్న ఇలాంటి విపరిణామాలను గమనిస్తే మనిషి తాను కూర్చున్న కొమ్మను తానే నరుక్కుంటున్నాడనే భావన కలగకమానదు. మొక్కల పెంపకం వల్ల కలిగే ప్రయోజనాలను సామాన్యుడి దరికి చేర్చగలిగిన ప్రభుత్వాలు వాతావరణ మార్పులపట్ల అవగాహన కల్పించడంలో విఫలమవుతున్నాయి. ఓజోన్ పొర దెబ్బతినడం, భూతాపం, శిలాజ ఇంధన వినియోగం వల్ల కలుగుతున్న దుష్ప్రభావాలు వంటి అంశాలు ప్రపంచ వేదికలపై చర్చలకు మాత్రమే పరిమితమవుతున్నాయి. దేశానికి, రాష్ట్రాలకు దిశానిర్దేశం చేసే పాలకులలో చాలా మందికి వీటిపై అవగాహన లేదంటే అతిశయోక్తి కాదు. రాజకీయ కక్షలు, కార్పణ్యాలతో ఎత్తులు పైయెత్తులతో నిరంతరం తలమునకలుగా ఉండే నేతలకు ముందుగా ఈ విషమ పరిస్థితులపట్ల అవగాహన కలగాలి. ఆ తర్వాత వాటిని సామాన్య ప్రజలకు విడమరచి చెప్పి, జాగరూకులను చేయాలి. వాతావరణ మార్పులను నివారించేందుకు ప్రణాళికలను రూపొందించాలి. గల్ఫ్ దేశాల్లోనూ, ఆఫ్రికాలోనూ నెలకొన్న అసాధారణ పరిస్థితులను గుణపాఠంగా తీసుకుని ఇకనైనా కళ్లు తెరవకపోతే, అకాల వర్షాలు, వరదలు, పెచ్చుమీరిన మండుటెండలు వంటి వైపరీత్యాలతో మానవాళి అతలాకుతలం కావలసిందే!

# చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా జోరుగా చేరికలు

**– బిఆర్ఎస్ పార్టీ నుంచి జంప్ కాంగ్రెస్ పార్టీ తీర్థం**
**– దేవుని అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయాలు**
**– పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయం**
**– ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు పక్క**
**– దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి**



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): మహబూబ్ నగర్ జిల్లా, అడ్డాకుల మండలం, కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి చేరిన అడ్డాకుల ఎంపీపీ నాగార్జున రెడ్డి, కాటవరం ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, కాటవరం గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు శ్రీరాములు, సింగల్ విండో డైరెక్టర్ జె.సత్యనారాయణ రెడ్డి, మూసాపేట్ మండలం పోల్కంపల్లి గ్రామ ఎంపీటీసీ సుకన్య రెడ్డి, అల యువసేన అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, మూసాపేట్ డీసీఎం అసోసియేషన్ అధ్యక్షులు ఎండీ.అహ్మద్, కొత్తకోట మండలం నిర్వేన్ – రామంతపూర్ గ్రామాల ఎంపీటీసీ బుచ్చి రెడ్డి, బిఆర్ఎస్ నిర్వేన్ గ్రామ అధ్యక్షులు రామకృష్ణ – ఉపాధ్యక్షులు రవీందర్ గౌడ్, పాలెం గ్రామ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు ఎస్.మన్యం కొండ, వీరితోపాటు అడ్డాకుల మండలం అడ్డాకుల, గుడిబండ, కాటవరం, పొన్నాకల్, చౌడయ్య పల్లి, మూసాపేట్, పొన్నాకల్, నిర్వేన్, పాలెం, రామంతపూర్ గ్రామాల



నుండి వందలాది మంది బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ సర్పంచులు, వార్డ్ మెంబర్లు, మహిళలు యువకులు పెద్ద ఎత్తున స్థానిక మరియు ఆయా మండలాల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి తదితర కాంగ్రెస్ నాయకుల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన కు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరామని తెలిపారు. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ మహబూబ్ నగర్ పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. గత పదేళ్ళలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా, దేవుని అడ్డం పెట్టుకొని బీజేపీ రాజకీయాలకు పాల్పడుతుందని, బిజెపి రాజకీయాలను తిప్పి కొట్టాలన్నారు, గత పదేళ్లు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉండి విద్యార్థులకు, నిరుద్యోగులకు, రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా బీజేపీ అభ్యర్థి డీకే అరుణ ఏం మొహం పెట్టుకుని ఓట్లు అడుగుతుందని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నబిన్నం చేసిన, కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే రెండు గ్యారంటీలు (ఉచిత బస్, 10 లక్షల రూపాయల ఆరోగ్యశ్రీ బీమా) అమలు చేసిందని, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 లకే గ్యాస్ సిలిండర్ హామీలను నెరవేర్చిందని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ కారణంగా మహబూబ్ నగర్ జిల్లాలో ఈ పథకాలు అమలుకు నోచుకోలేదని, ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తామని, ఆగస్ట్ 15 నాటికి రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని తెలియజేశారు, కాంగ్రెస్ శ్రేణులు అసెంబ్లీలో ఎన్నికల్లో ఆదరించినట్లే పార్లమెంట్ ఎలక్షన్ లో కూడా కాంగ్రెస్ పార్టీని ఆదరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి ని భారీ మెజారిటీ తో గెలిపించాలని ఎమ్మెల్యే జియంఆర్ కోరారు.

# పెద్దమందడి లో బిజెపి అభ్యర్థి పి.భరత్ ప్రసాద్ పర్యటన

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా, వనపర్తి నియోజకవర్గం పెద్దమందడి మండలంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం మధ్యాహ్నం ఒకటిన్న గంటలకు నాగర్ కర్నూల్ బీజేపీ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ హాజరయ్యారు. మొదట మండల కేంద్రంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలువేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కేంద్రంలో డప్పు వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారత్ ప్రసాద్ మాట్లాడుతూ, 2024 మేలో జరిగే లోక్ సభ ఎన్నికల్లో, నాగర్కర్నూల్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్నాను. కని విని ఎరుగని నాయకుడు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆశీస్సులతో ఎంపీగా పోటీ చేస్తున్నందుకు చాలా గర్వపడుతున్నాను. మృదుస్వభావి, సౌమ్యుడు, అవినీతి మచ్చలేని ప్రస్తుత నాగర్కర్నూల్ పార్లమెంటు సభ్యులు సుపుత్రుడాను. ప్రజల మనసులు గెలుచుకొని మూడుసార్లు శాసన సభ్యునిగా, ఒకసారి ఎంపీగా విజయాన్ని అందుకొని, రాష్ట్ర క్రీడా శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన నాన్న అడుగుజాడల్లో నిజాయితీగల రాజకీయ జీవితం నేర్పిన భావాలతో, నా జీవిత ప్రజాసేవకే అంకితం చేయాలని 2009లో రాజకీయ క్షేత్రంలో అడుగు పెట్టాను అని అన్నారు. ఈ సమావేశానికి విచ్చేసిన ప్రతి ఒక్క ఓటర్కు విజ్ఞప్తి చేశారు. పోతుగంటి భరత్ ప్రసాద్. పెద్దమందడి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కె.తిరుపతయ్య మాట్లాడుతూ, నోటి ప్రచారం ద్వారా, సోషల్ మీడియా ద్వారా, మీడియా ప్రచారం ద్వారా, పోతుగంటి భరత్ ప్రసాద్ గెలుపునకు పార్టీ నాయకులు, కార్యకర్తలు కష్టపడి నాగర్ కర్నూల్ గడ్డపై బిజెపి జెండా ఎగురవేయాలని సమావేశం కి వచ్చిన ప్రజల ఉద్దేశించి



అన్నారు. పి.భరత్ ప్రసాద్ గెలుపు కోసం వ్యూహాలు, ప్రణాళికలు సిద్ధం చేసుకుని ప్రతి ఒక్కరు గెలుపునకు సైనికుడు లాగా పని చేయాలని కె. తిరుపతయ్య అన్నారు. ముఖ్యంగా బూత్ మేనేజ్మెంట్ ప్రతి ఇంటికి మూడుసార్లు తిరిగిప్రచారం చేయాలని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోధీ కి అనుకూలమైన వాతావరణం ఉన్నందున, దేశాన్ని విశ్వ గురువుగా నిలిపేందుకు నరేంద్ర మోధీ మరోసారి బిజెపి ప్రభుత్వం రాబోతుందని జోస్యం చెప్పారు. ప్రతి సెగ్మెంట్లో, పార్టీ నాయకులు కార్యకర్తలు కష్టపడి పనిచేస్తే దేశంలో 400 సీట్లకు పైగా గెలవబోతున్నదని, అందులో నాగర్ కర్నూల్ పార్లమెంటు ఒకటని అన్నారు. బూతు అధ్యక్షులు ప్రతి బూతులో 360 పైగా మెజార్టీ వచ్చేటట్లు కష్టపడి పని చేయాలని, అప్పుడే మనం గెలుపుకు వెళ్లగలమని పెద్దమందడి బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు కె.తిరుపతయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎండ వేడిమి తట్టుకొని, సమావేశానికి వచ్చిన ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అమ్మపల్లి గ్రామంలో తెరాస పార్టీ నుండి బిజెపి పార్టీలకు ముగ్గురు జాయిన్ అయ్యారు. అలాగే కాంగ్రెస్ పార్టీ నుండి ముగ్గురు బిజెపి పార్టీలో జాయిన్ అయ్యారు. వీరికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు డి. నారాయణ, జిల్లా ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జడ్పీ చైర్పర్సన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డి, జిల్లా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దమందడి బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కె.తిరుపతయ్య(గున్న బాయ్), జిల్లా సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి, జిల్లా కార్యదర్శి కె.శివారెడ్డి, ముప్పూరి చెన్నయ్య, మండల కార్యదర్శి రాము , జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు అశ్విని రాధా, కృషి పాయింట్ %డ% కిల్లర్ డైరెక్టర్ అవార్డు గ్రహీత లక్ష్మి కాంతారెడ్డి, శంకర్ గౌడ్, జిల్లా ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి నంద కుమార్, అసెంబ్లీ మీడియా కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా మీడియా సెల్ అధికార ప్రతినిధి పెద్దిరాజు, సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి, జగత్ పల్లి విష్ణు, మండల ఐటీ సెల్ కన్వీనర్ జి.వెంకటేష్, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాలుగోన్నారు.



# బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్టే

**– వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మెగారెడ్డి**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): వనపర్తి నంది హిల్స్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మెగారెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే చెత్త బుట్టలో వేసినట్టే నని రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ స్థానంలో నిల్చున్న మల్లు రవి ని భారీ మెజార్టీతో గెలిపించాలని, వనపర్తి నియోజకవర్గం ప్రజల్ని ఆయన కోరారు. గత శాసన సభ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 25 వేల మెజార్టీతో గెలిపించారని, అదేవిధంగా పార్లమెంట్ ఎన్నికల్లో 50 వేల మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. గతంలో మల్లు రవి రెండుసార్లు ఎంపీగా, ఒకసారి ఎమ్మెల్యేగా సీనియర్ నేతగా తనకున్న అనుభవంతో పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి పరుస్తారని అని అన్నారు. గతంలో ఐపీఎస్ ఆఫీసర్గా ఉన్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంతో గౌరవం ఉండేదని, కానీ అప్పుడు కెసిఆర్ కు వ్యతిరేకంగా నాడు ప్రశ్నించి, నేడు బహుజనులను మోసం చేసి నేడు దొరల గడిలో దూరాడు. అదేవిధంగా బిజెపి పార్టీ విషయం కొస్తే తండ్రి ఏమో టిఆర్ఎస్ రాజీనామా చేయకుండానే,



కొడుకు బిజెపి నుండి పోటీ చేస్తున్నాడు, ఇదేమి కర్మరా నాయనా అని, నియోజకవర్గం ప్రజలు మాట్లాడుకుంటున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో భారీ మెజార్టీతో మల్లు రవి ని గెలిపించవలసిందిగా నియోజకవర్గ ప్రజల్ని ఎమ్మెల్యే మెగారెడ్డి కోరారు.

ఈ సమావేశంలో ఎమ్మెల్యేతో పాటు టిపిసిసి అధికార ప్రతినిధి పారకొండ వెంకటేష్, కొల్లాపూర్ నియోజకవర్గ నాయకులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, వనపర్తి నియోజకవర్గ ఇన్చార్జి హంస వర్మ, పార్లమెంటు ఎస్సీ సెల్ ఇన్చార్జి పోలే భాస్కర్, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అరుణమ్మ గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం



ఆత్మకూర్, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): ఆత్మకూరు మండలం, బాలకిష్టాపూర్ గ్రామంలో సోమవారం ఆత్మకూరు మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో బిజెపి పార్టీ పార్లమెంట్ ఎన్నికలు 400 చిరు సాధించాలని దృఢ సంకల్పంతో అరుణమ్మ గెలుపు లక్ష్యంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు. మహబూబ్నగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి డీకే అరుణమ్మను లక్ష మెజార్టీతో గెలిపించాలని ఆత్మకూరు మండలం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, వి అనిల్ కుమార్ గౌడ్, ఆంజనేయులు, అశోక్, భూపాల్ యాదవ్, అశోక్, నందా, మరియు గ్రామ బిజెపి నాయకులు మేడపల్లి మాసన్న , తెలుగు నరసింహ, వెంకటన్న, అనిల్, ఈశ్వర్, శ్రీనివాస్ చారి, కుమ్మరి మహేష్, రమేష్, మరియు గ్రామ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బహుజనుల ద్రోహి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**– బిఎస్పి పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు గూడెం విజయ్ కుమార్**

పెబ్బేరు, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): బహుజనుల ద్రోహి వ్యక్తిగత ప్రయోజనాల కోసం బహుజన సమాజ్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అని బహుజనులమంతా ఏకమై టిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను ఓడిస్తామని బిఎస్పి పెబ్బేరు మండల ఉపాధ్యక్షులు గూడెం విజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనులకు తీరని అన్యాయం చేసినప్పటికీ ఏ ఒక్కరం అధైర్య పడబోమని కాన్షిరాం స్ఫూర్తితో ముందుకు వెళ్తామని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త బహుజన రాజ్యాధికార దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎవరో వచ్చి స్వార్థ ప్రయోజనాల కోసం బహుజన సమాజ్ పార్టీని, ధ్యేయాన్ని తాకట్టు పెట్టాలని చూస్తే చేతులు కట్టుకుని కూర్చోమని ఒక్కరు పోతే వెయ్యి మంది కాన్సిరాములు తయారవుతారని బహుజన సమాజ్ పార్టీని నడిపిస్తారని అన్నారు.



# ఐపిఎల్ టికెట్లను బ్లాక్ అమ్ముతున్న ఇద్దరు సాఫ్ట్వేర్ ఉద్యోగ యువకులు అరెస్టు

హైదరాబాద్: కొండపూర్ ప్రాంతంలో ఐపీఎల్ టికెట్ లను బ్లాక్ లో వికారైస్తున్నార నే సమాచారం తో ముగ్గురు సాఫ్ట్వేర్ ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేనసారు. వారి నుండి 15 ఐపీఎల్ క్రికెట్ మ్యాచ్ సన్ రైజర్స్ ఎ/బ రాయల్ ఛాలెంజర్ టిక్కెట్లను స్వాధీనం చేసుకున్నారు వీరు ఒక్కో టిక్కెట్కు ×రూ. 10,000/– నుండి రూ. 15,000/ – బ్లాక్లో అక్రమంగా విక్రయిస్తున్నారు. నిందితులు ఇస్నాపూర్ కు చెందిన సొంతూరి మధుబాబు, సైనిక్ పూరికి చెందిన మాథ్యూ రోడ్రిక్స్,కొండాపూర్ లో వుంటున్న నిజంతన్ ఎలంగోవన్. మాదాపూర్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

# ఖాళీ అయినా జాంప్ల తాండ

- కాంగ్రెస్ లోకి భారీ చేరికలు.
- కలిసికట్టుగా ఉందాం బిఆర్ఎస్ పార్టీ నీ బొంద పెడదాం
- బుద్దారం రిజర్వాయర్ ఏర్పాటులో అందరికీ న్యాయం చేయడమే నా లక్ష్యం
- పదేళ్ల బిఅర్ఎస్ పాలనలో ఎవరిని పట్టించుకోలేదు
- నాలుగు నెలల్లో ఇచ్చిన హామీలను అమలు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం
- ఎమ్మెల్యే మేఘా రెడ్డి



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): కాంగ్రెస్ పార్టీలోకి చేరికలు భారీగా కొనసాగుతున్నాయి. సోమవారం చేపట్టిన చేరికల కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు సత్య శీలా రెడ్డి అచ్యుత రామారావు ల ఆధ్వర్యంలో జంప్లతాండ, బుద్దారం గ్రామాలకు చెందిన ఎంపీటీసీ విష్ణు శ్రీదేవి, మాజీ సర్పంచ్ మాజీ వార్డు సభ్యులతో పాటు దాదాపు 150 మంది బిఅర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కన్నతల్లి లాంటిదని ఇందిరమ్మ కాలం నుంచి నిరుపేదలైన గిరిజనుల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో అభివృద్ధి పథకాలు చేపట్టిందని ఆయన అన్నారు. మనందరం కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీకి పనిచేయాలని కలిసికట్టుగా ఒక్కతాటిపై ఉంటే అభివృద్ధి అనేది నిరాటంకంగా కొనసాగుతుందని అందరు కలిసికట్టుగా ఆయన సూచించారు. బుద్ధారం రిజర్వాయర్ ఏర్పాటులో భూములు, కోల్పోతున్న రైతుల వివరాలను ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి తో మాట్లాడాలని ఎక్కడ ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా అందరికీ సమన్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బుద్ధారం, అనుబంధ తండాలలో ఎలాంటి సమస్యలు ఉన్న గుర్తించి వెంటనే పరిష్కరించుకుందామని ఆయన అన్నారు. పదేళ్ల బిఅర్ఎస్ పాలనలో కేవలం హామీలు ఇచ్చారు తప్ప ఎక్కడ అమలు చేయలేదని కమిషన్లు వచ్చే పనులపై దృష్టి సారించారు తప్ప గ్రామాల సమస్యలను గాలికి వదిలేసారని ఆయన అన్నారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాలుగు నెలల్లోనే పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి నిరుపేదల అభివృద్ధికి నడుము కట్టిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పర్వతాలు నాయకులు సత్య శిలా రెడ్డి, స్థానిక నాయకుడు జాంప్లా నాయక్, చంద్రయ్య, పెంటరావు, కోటిరెడ్డి, కోదండం, శంకర్ నాయక్, నరేందర్ గౌడ్, మధుకర్, హామ్య నాయక్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# వెలటూర్ నూతన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడిగా మల్లక్ సురేష్



వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): వెలటూర్ గ్రామానికి చెందిన మల్లక్ సురేష్ గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు గా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఆదివారం కె.రఘుపతి రెడ్డి ఇంటి దగ్గర ఏర్పాటు చేసిన సమావేశం లో జడ్పీటీసీ కె.రఘుపతి రెడ్డి అధ్యక్షతన గ్రామ కమిటీ సమావేశం లో తీర్మానం చేసిన బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు మల్లకు సురేష్ ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మల్లకు సురేష్ మాట్లాడుతూ, రాబోయే ఎంపీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేయుచున్న డాక్టర్ ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ గెలుపునకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని, భారీ మెజార్టీతో అధినేత కెసిఆర్ కు బహుమానంగా ఇవ్వాలని మల్లక్ సురేష్ అన్నారు. తెలంగాణలో మాజీ సీఎం కేసీఆర్ చేసిన సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని, పార్టీ తరపున ఎల్లపుడు పోరాడే సైనికుడుగా, పరిచేస్తానని, మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి నాయకత్వంలో, పార్టీ కోసం అహర్నిశలు కష్టపడతామని, పార్టీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అడుగులు వేస్తానని, నాపై నమ్మకంతో వెలటూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడుగా బాధ్యతలు నా బుజ స్కందాలపై పెట్టిన మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఎన్నికల్లో ఓడిపోయారు తప్ప, వనపర్తి నియోజకవర్గం ప్రజల మనస్సు లో చిరకాలం గుడి కట్టుకున్నారని, ఎవరు కూడా అధైర్య పడవద్దని, ఎవ్వరికి ఏ సహాయం కావాలన్నా టిఆర్ఎస్ పార్టీ అన్ని విధాల ఆదుకుంటుందని మల్లక్ సురేష్ ఈ సందర్భంగా గుర్తు చేశారు. జడ్పీటీసీ కె.రఘుపతి రెడ్డి మాట్లాడుతూ, ప్రతి గ్రామాన ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాలని, అప్పుడే నిజమైన కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని నూతన గ్రామ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన మల్లక్ సురేష్ ని ఉద్దేశించి అన్నారు. టిఆర్ఎస్ పాలనలో తెలంగాణ ఎంతో బాగుపడిందని, రైతులకు ప్రజలకు ఇలాంటి కష్టం రాకుండా కేసీఆర్ చూసుకునేవారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రైతుల తమ పాటలను సాగు చేసే ముందు పెట్టుబడి కోసం వారి ఖాతాలో రైతుబంధు పైసలు జమ చేసేది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 3 నెలలు అవుతున్న నేటికీ రైతులందరికీ రైతుబంధు డబ్బులు జమ చేయలేదన్నారు. వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో నాగర్ కర్నూల్ నుంచి పోటీ చేయుచున్న డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలుపుకు ప్రతి కార్యకర్త సైనికుడిగా పని చేయ్యలని పార్టీ శ్రేణులకు దిశ, నిర్దేశం చేశారు. తెలంగాణ రాష్ట్ర మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీ పునర్ నిర్మాణం కోసం పెద్దమందడి మండల బిఆర్ఎస్ కమిటీ మరియు, జడ్పీటీసీ కె.రఘుపతిరెడ్డి, మాజీ ఎంపీపీ దయాకర్ గారి సమక్షంలో, పెద్దమందడి మండలం, వెల్టూరు గ్రామంలో, నూతన బిఆర్ఎస్ కమిటీని మరియు, కార్యవర్గా సభ్యులను ఎన్నుకున్నారు. బిఆర్ఎస్ పార్టీ వెలటూర్ గ్రామ నూతన అధ్యక్షులుగా మల్లక్ సురేష్ (తెలంగాణ ఉద్యమకారుడు), ప్రధాన కార్యదర్శిగా అన్నెలా వెంకటయ్య, పూర్తిస్థాయి కమిటీని ఎన్నుకున్నారు. పెద్దమందడి మండల బిఆర్ఎస్ పార్టీ తరపు నుంచి ఇక్కడ కార్యక్రమానికి విచ్చేసిన పార్టీ శ్రేణులకు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అన్నారు.

ఈ కార్యక్రమంలో, వేణు యాదవ్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు, జెడ్పిటిసి కె.రఘుపతి రెడ్డి,గొంది భాస్కర్ రెడ్డి, చిత్తూరు కృష్ణారెడ్డి(జేసీ ప్రభాకర్ రెడ్డి), అన్నేల వెంకటయ్య, రైతుబంధు మాజీ అధ్యక్షుడు జి. రఘువర్ధన్ రెడ్డి, మాజీ ఎంపీపీ.దయాకర్, సుద్దబాయి రాజు, ఉప్పరి బాలస్వామి, దండు యాదయ్య, బోయ దాసప్ప, గజ్జి వెంకటయ్య, సాంబ యాదయ్య, బి.శ్రీను, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ప్రచారం



పెబ్బేరు, మార్చి 22(తీన్మార్ న్యూస్): వనపర్తి లోగాంధీ చౌక్ చౌరస్తాలో వనపర్తి పట్టణ అధ్యక్షుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్నర్ మీటింగ్ నిర్వచించారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థికి గజమాలతో వనపర్తి బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము సత్కారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షుడు నారాయణ పాల్గొన్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి భరత్ ప్రసాద్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద ఏర్పాటు చేసిన మీటింగ్ లో పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా భరత్ ప్రసాద్ మాట్లాడుతూ మరోసారి నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయితే మన దేశం సురక్షితంగా ఉండి మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు. చిన్న సన్నకారు రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి యోజన పథకం ద్వారా రూ.6000 రూపాయలు ఇచ్చారని, చేతి వృత్తులు చేసుకునే వారికి ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకం ద్వారా 3 లక్షల రూపాయల వరకు చేయూతనందిస్తున్నారన్నారు. మోడీ చొరవతో ప్రపంచంలోనే మన దేశం డిజిటలైజేషన్లో ముందుందని రానున్న రోజుల్లో అనేక రంగాల్లో యువతను ప్రోత్సహిస్తూ నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపానున్నారని అన్నారు. బిజెపి పార్టీ పట్ల ప్రజల నుండి అపూర్వ స్పందన వస్తుందన్నారు. సామాన్య ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసే ఏకైక పార్టీ బిజెపి అని అన్నారు. కరోనా కాలంలో ఉచిత రేషన్ ఇచ్చిన ఘనత నరేంద్ర మోడీ దేనని అన్నారు.దేశవ్యాప్తంగా 400లకు పైగా ఎంపీలు గెలిచే స్థానాల్లో నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం 2లక్షల కు పైగా మెజారిటీతో గెలుపు ఉండబోతుందని అన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓట్లు వేసి తనను గెలిపిస్తే నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గం ను మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ లోకనాథ్ రెడ్డి, వనపర్తి ఇన్చార్జ్ మరియు రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి శ్రీశైలం, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటరెడ్డి, అయ్యగారి ప్రభాకర్ రెడ్డి, మారుతి, కౌన్సిలర్ చేసిన రాములు, అలివేలమ్మ, బండారు కుమారస్వామి, చిత్తారి ప్రభాకర్, పార్లమెంట్ కో కన్వీనర్ ప్రవీణ్ వనపర్తి జిల్లా బీజేవైఎం అధ్యక్షుడు రాజశేఖర్ గౌడ్, వనపర్తి బీజేవైఎం ఎద్దుల రాజు, బిజెపి నాయకులు భూతు అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# బావమరిదిని చంపిన బావ

## నిందితుడికి జీవిత ఖైదు విధించిన జిల్లా న్యాయస్థానం





భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): జిల్లాలోని తుర్కపల్లి మండలం, మాధాపూర్ గ్రామానికి చెందిన ఎర్రబెల్లి వెంకటేశం(43) తన భార్య కృష్ణవేణితో తరచూ గొడవ పడుతుండేవాడు. 2021 డిసెంబర్ 24 రోజున గొడవ పడుతున్న సమయంలో కృష్ణవేణి అన్న రాచకొండ రమేష్(36) తన బావ యగు ఎర్రబెల్లి వెంకటేశం ను ఎందుకు గొడవ పడుతున్నావని అడగగా, ఎర్రబెల్లి వెంకటేశం కోపంతో తన బావమరిది యగు రాచకొండ రమేష్ ను ఇటుకతో తీవ్రంగా గాయపరిచాడు. గాయాలైన రాచకొండ రమేష్ ను భువనగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చనిపోయాడు. మరణించిన రమేష్ భార్య రాచకొండ అనిత తుర్కపల్లి పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేయగా, ఫిర్యాదును క్రిమినల్ కేసుగా రిజిస్టర్ చేసిన అప్పటి సీఐ బి. నవీన్ రెడ్డి, ఎస్సై ఎల్.మధు బాబులు కేసు విచారణ జరిపారు. కేసు జిల్లా ప్రధాన న్యాయస్థానములో పూర్తి స్థాయిలో విచారణ జరిపిన పిదప నేరం రుజువు కావడంతో యాదాద్రి భువనగిరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ.జయరాజు, నేరస్తుడైన ఎర్రబెల్లి వెంకటేశంకు జీవిత ఖైదు, పది వేల రూపాయల జరిమానా విదిస్తూ సోమవారం తీర్పు ఇచ్చారు. కేసు విచారణలో పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా జి.శ్రీనివాస్ రెడ్డి, తుర్కపల్లి కోర్టు కానిస్టేబుల్ అశోక్ విధులు నిర్వర్తించారు.

# కార్పోరేట్ కళాశాలలలో ప్రవేశాలు

- జిల్లాలోని కళాశాలల నుండి దరఖాస్తుల స్వీకరణ కొరకు
- షెడ్యూల్ కులాల అభివృద్ది శాఖ అధికారి ప్రకటన

భువనగిరి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): యాదాద్రి భువనగిరి జిల్లాలో ప్రైవేటు జూనియర్ కళాశాలలను 2024-25 విద్యా సంవత్సరమునకు గాను నూతనంగా ఎంపిక చేసేందుకు రెసిడెన్సియల్ వసతి కలిగి విద్యాబోదనతో ఉన్నత ప్రమాణాలు కలిగి ఉంది కంపిటేటీవ్ పరీక్షల్లో ఎక్కువ సంఖ్యలో ఉత్తీర్ణత శాతాన్ని కలిగి ఉన్న కళాశాలలు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోనవలసిందిగా కోరనైనది. ఆసక్తి గల కళాశాలలు నేటి వరకు ఐదు సంవత్సరాలకు సంబందించిన అకాడమిక్ ప్రొఫైల్ తో పాటు ఈ పాస్ వెబ్ సైట్ ద్వారా ఆన్ లైన్ లో కళాశాల యొక్క ఈ పాస్ యూసర్ఐడి, పాస్ వర్డ్ లతో లాగిన్ అయి తమ కళాశాలలను రిజిస్ట్రేషన్ చేసుకొని జిల్లా కార్యాలయములో హార్డ్ కాపీని సంబందిత ధ్రువపత్రములతో ఈ నెల 27, సాయంత్రం 5.00 గంటల లోపు జిల్లా షెడ్యుల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయము, రెండవ అంతస్తు, రూమ్ నెంబర్, యస్. 17, కలెక్టర్ కాంప్లెక్స్, రాయగిరి యందు సమర్పించగలరని ఒక ప్రకటనలో తెలియజేశారు. ఆ తదుపరి సమర్పించినటువంటి హార్డ్ కాపీలు స్వీకరించబడవు. ఈ పథకం క్రింద ఎంపిక కాబడిన కళాశాలలకు కార్పోరేట్ కళాశాల పథకం క్రింద ప్రవేశములు పొందిన విద్యార్థులకు గాను సంబంధిత కళాశాలలకు ప్రభుత్వం వారు నిర్దేశించిన ఫీజు రూ. 35,000/- వేలు ప్రతి విద్యార్ధికి మరియు ప్యాకేట్ మనీ క్రింద రూ. 3,000/- వేలు చెల్లించడం జరుగుతుందనీ తెలియజేశారు.

# ఘనంగా బీరప్ప బండారు ఉత్సవాలు



మక్తల్, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): నియోజక వర్గంలోని మక్తల్, ఊట్కూరు మండలాల్లో బీరప్ప బండారు ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఇవాళ మక్తల్ మండలంలోని భూత్పూర్ గ్రామంలో జరిగిన బీరప్ప బండారు ఉత్సవాల్లో స్థానిక ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పాల్గొని కురువ కులస్తులపై బండారు చల్లి అభినందనలు తెలియజేశారు. బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. అదేవిధంగా ఊట్కూరు మండలం పెద్దపుర్ల గ్రామంలో జరిగిన బీరప్ప బండారు ఉత్సవాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, బి కేర్ ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి పాల్గొని బండారు చల్లి బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేయించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో కురువ కులస్తులు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి, గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి సహా నాయకులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో భూత్పూర్ మాజీ సర్పంచ్ కుర్వ హన్మంతు, మాజీ జడ్పిటిసి జి. లక్ష్మారెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొత్తకోట సిద్దార్థ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత శూన్యం ...నిబంధనలు పక్కకుతోసి

- సీసీ రోడ్లు.. పగుళ్లే పగుళ్లు
- కాంట్రాక్టర్ల ధన దాహానికి మూణ్నాళ్ల ముచ్చటగా
- నాణ్యతను పట్టించుకోకుండా ఆగమాగం పనులు
- నెల రోజులైనా గడవకముందే పగుళ్లు
- కోట్లాది ఈజీఎస్ నిధులు వృథా
- వాటర్ క్యూరింగ్ చేయని వైనం
- నిర్లక్ష్యపు నీడలో సీసీ రోడ్లు
- నిద్ర మత్తులో అధికారులు
- నాసిరకం మెటీరియల్‌తో సీసీరోడ్ల నిర్మాణం
- డ్రైన్లు నిర్మించకుండానే నిధులు డ్రా
- క్వాలిటీ కంట్రోల్ తనిఖీల్లో బట్టబయలు అవుతాదా..?
- గ్రామస్తులు వేచిచూస్తున్నారా..?



దేవరకద్ర ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): పల్లెలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో ప్రభుత్వం సీసీ రోడ్లను చేపడుతుంది. పదికాలాల పాటు నాణ్యతగా ఉండాల్సింది పోయి నెలరోజులైనా గడవకముందే పగుళ్లు తేలింది. కాంట్రాక్టర్ల ధన దాహానికి లక్షలాది రూపాయలు వృథా అవుతున్నాయనడానికి ఇదే చక్కని ఉదాహరణ. మహబూబ్ నగర్ జిల్లా చిన్న చింతకుంట మండలం తిర్మలాపూర్ గ్రామంలో ఈ ఒక్క రోడ్డే కాదు. ఈ మండలంలో అనేకచోట్ల ఇలాంటి దుస్థితే కనిపిస్తున్నదని ప్రజలు ఆరోపణలు చేస్తున్నారు.సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో, కాంట్రాక్టర్ల ఇష్టా రాజ్యంతో సీసీ రోడ్ల నిర్మాణ పనుల్లో పలు అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆగమేఘాల మీద హడావుడిగా నిర్మించిన సీసీరోడ్ల నిర్మాణంలో డొల్లతనం నెలరోజులు తిరక్కుండానే బయటపడుతోంది. అధికారులు ఏ స్థాయిలోచేతివాటం ప్రదర్శించిందీ అత్యంత లోప భూయిష్టంగా ఉన్న సీసీ రోడ్లను చూస్తే ఇట్టే అర్థమవుతోంది. కనీసం డ్రైనేజీ కాలువలు నిర్మించకుండానే నిధులు డ్రా చేసేశారని ప్రజల ఆరోపణలు. అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీసీ నిర్మాణం తర్వాత కనీసం వాటర్ క్యూరింగ్ కూడా చేయటం లేదని ఆయా వార్డుల్లోని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి, కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకుని గ్రామస్తులు కోరుతున్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన రవీందర్ రెడ్డి



మక్తల్, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): నియోజకవర్గంలోని ఊట్కూరు మండలం చిన్నపొర్ల గ్రామంలోని మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి, వారి అనుచరులు సోమవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి, మహబూబ్ నగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాల్ల వంశీ చందర్ రెడ్డి చేతుల మీదుగా పార్టీ కండువ వేసుకొని పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చాల్ల వంశీ చందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరు కంకణ బద్దులై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో గాయపడిన రాజు నాయక్



- పరామర్శించిన మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): పట్టణ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు బిఅర్ఎస్ అధ్యక్షులు రాజు నాయక్ ఇటీవల ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న నిరంజన్ రెడ్డి వనపర్తి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వచ్చి పరామర్శించారు. ధైర్యంగా ఉండాలి అని అండగా ఉంటానని అన్నారు. మెరుగైన వైద్యం కోసం సహకరిస్తానని అన్నారు. నిరంజన్ రెడ్డి వెంట జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్, పట్టణ ప్రధాన కార్యదర్శి పరజ్యోతి, చిట్యాల రాము, గొర్ల ప్రేమ్ కుమార్, తోట శీను, బాబు నాయక్, తదితరులున్నారు.

# బండారు ఉత్సవాల్లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్

మక్తల్, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): మండల పరిధిలోని భూత్పూర్ గ్రామంలో మాదాసి కురువ యాదవ్ ల ఆధ్వర్యంలో సోమవారం బండారు ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. బండారు ఉత్సవాల్లో మక్తల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నరసింహ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బీరప్ప స్వామి వారి ఆశీర్వాదం ఈ ప్రాంత ప్రజలందరిపై ఉండాలని అన్నారు. మదాసి కురుమ యాదవులు లక్ష్మీపుత్రులని వారికి ఆ భగవంతుడి యొక్క ఆశీస్సులు ఎల్లప్పుడూ నిండుగా ఉండాలని ఆయన కోరారు. వారు నిస్వార్థం లేని వ్యక్తులని వారు ప్రేమను ఇతర ప్రజలకు పంచే మంచి మనసు తత్వం గల వ్యక్తులను ఆయన కొని ఆడారు. అనంతరం మదసి కురుమ యాదవులు బీరప్ప స్వామి వారి ఆలయ పూజారులు కలిసి



శాలువా బండారుతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాఘవేందర్ రెడ్డి, చిన్న నరసింహులు, అశోక్, లింగప్ప, చిన్న లింగప్ప, పెద్ద కురువా ఆశప్ప, కురుమ యాదవులు, తదితరులు పాల్గొన్నారు.

# కక్కిరేణి లో ధరిత్రి దినోత్సవ వేడుకలు



రామన్నపేట, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): ప్రకృతి పరిరక్షణ తోనే మానవాళికి మనుగడ ఉంటుందని జలసాదన సమితి జాతీయ అధ్యక్షులు, దుశార్ల సత్యనారాయణ, సమాచార హక్కు పరిరక్షణ సమితి, ఎలక్షన్ వాచ్ కమిటీ జాతీయ ఛైర్మెన్ డా.బొమ్మర బోయిన కేశవులు తెలిపారు. సోమవారం యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేటలోని కక్కిరేణి గ్రామంలో నిర్వహించిన ధరిత్రి దినోత్సవంలో వారు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేడు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న కాలుష్యం, విచ్చలవిడిగా వినియోగమవుతున్న ప్లాస్టిక్ వ్యర్థాలు, రసాయనాలు వినియోగంతో భూమి దెబ్బ తింటుంది. సహజ వనరుల వినియోగం అదుపు తప్పింది. వనాల కొత్త, తీరా వ్యవస్థల విధ్వంసం తో పర్యావరణం దెబ్బ తింటుంది. మానవ తప్పిదాలు వల్ల గాలి, నీరు, నెల కాలుష్యానికి గురవుతున్నాయి. ఫలితంగా మానవాళి మనుగడ ప్రశ్నార్థకంగా మారుతున్నది. దీనిని దృష్టిలో పెట్టుకొని భూమినీ కాపాడుకోవాలని ధరిత్రి దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు. ప్రతి ఒక్కరూ సహజ వనరులను కాపాడుకోవడం తో పాటు, భూతాపం కట్టడికి చర్యలు తీసుకోవాలి. విరివిగా మొక్కలు నాటి పచ్చదనం పెంచాలి కోరుతూ ధరిత్రి దినోత్సవ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటి అనంతరం ధరిత్రి ప్రతిజ్ఞ తో పాటు ఓటర్ చైతన్య ప్రతిజ్ఞ కుడా చేయించారు. ఈ కార్యక్రమంలో అక్షర అనాధ ఆశ్రమ నిర్వాకుడు మేదరి కిరణ్ కుమార్, సామాజిక కార్యకర్త వేముల సైదులు, సిఐడిసి ఇన్స్టక్టర్ మెట్టు మధు, రాధ, అజ్మద్, అర్జున్, డేమో కె.నవ్య, కన్నెబోయిన యాదయ్య, బాలకృష్ణ, విజయలక్ష్మి, సైదమ్మ, కనకమ్మ, యశోద, అనిత, అశ్విని, అఖిల, సరిత, నర్మద, అశ్విని, మమత, తదితరులు పాల్గొన్నారు.






# మోసపూరిత వాగ్దానాలతో గద్దెనెక్కిన కాంగ్రెస్

**- రెండు లక్షల రుణమాఫీ, రైతులకు 500 బోనస్ హామీ ఏమైంది?**

**- హామీలపై ప్రజలు నిలదీసే రోజులు దగ్గరలోనే**

**- ఎంపీగా ఆదరిస్తే పాలమూరును మరింత అభివృద్ధి చేస్తా**

**- బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి**



ఆత్మకూరు, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): గత ఎన్నికల్లో మోసపూరిత హామీలు ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం గద్దెనెక్కి నేడు హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని బీఆర్ఎస్ పాలమూరు ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి ఆరోపించారు. సోమవారం రోజు ఆత్మకూర్ మండల కేంద్రంలో స్థానిక సాయి తిరుమల ఫంక్షన్ హాల్ లో ఆత్మకూరు, అమరచింత బీఆర్ఎస్ మండల కార్యకర్తల విస్తృతస్థాయి సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు శ్రీనివాస్ గౌడ్, మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నారాయణపేట మాజీ ఎమ్మెల్యే రాజేందర్ రెడ్డి, దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే వెంకటేశ్వర రెడ్డి లు హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడుతూ తెలంగాణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన అభివృద్ధిని కాంగ్రెస్ పార్టీ నాయకులు జీర్ణించుకోలేక తప్పుడు ఆరోపణలతో ప్రజలకు సాధ్యం కానీ హామీలు ఇచ్చి మోసపూరితంగా గద్దెనికేరని ఆరోపించారు. అధికారం చేపట్టిన వంద రోజుల్లో అరు గ్యారెంటీలు అమలు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చి ఫోన్ టాపింగ్ పేరుతో హామీలను పక్కకు పెట్టారని ఆరోపించారు. అధికారం చేపట్టి నాలుగు నెలలైనా మహిళలకు 2500, రైతులకు 500 బోనస్ రెండు లక్షల రుణమాఫీ పంట నష్టపరిహారం ఎందుకు చెల్లించలేదని ప్రశ్నించారు. తమ ప్రభుత్వంలో పాలమూరు పచ్చగా మారిందని ఎండిపోయిన బీడువారిన భూములన్ని పచ్చని పొలాలతో కళ కళలాడుతున్నాయని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టాక విద్యుత్ కోతలు తాగునీరు సాగునీరు లేక రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆరోపించారు. మన్నె శ్రీనివాస్ రెడ్డిని గెలిపిస్తే పాలమూరు మరింత అభివృద్ధి చెందుతుందని మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ చేసిన అభివృద్ధిని గడపగడపకు తీసుకెళ్లి మన్నె శ్రీనివాస్ రెడ్డిని ఎంపీగా గెలిపించే బాధ్యత కార్యకర్తల మీద ఉందని ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేసి మన్నె శ్రీనివాస్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మండలం మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, ఆత్మకూరు మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవి కుమార్ యాదవ్, జెడ్పిటిసి శివరంజని, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రవికుమార్ యాదవ్, వైస్ ఎంపీపీ కోటేశ్వర్, బీఆర్ఎస్ నాయకులు వివిధ గ్రామాల అధ్యక్ష, కార్యదర్శులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# బిబి పాటిల్ నామినేషన్ కోసం వెళ్లిన బిజెపి నాయకులు

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జహీరాబాద్ బిజెపి ఎంపీ అభ్యర్థి బిబి పాటిల్ నామినేషన్ దాఖలు చేశారు. అంతకు ముందు బిబి పాటిల్ గణేష్ దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నామినేషన్ అనంతరం భారీ ర్యాలీ నిర్వహించారు. మహిళల కోలాటం, బోనాలు, డబ్బు చప్పులతో భారీ ర్యాలీ చేపట్టి సంగారెడ్డి లో పీఎస్ ఆర్ గార్డెన్ లో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి టేక్మాల్ మండల కేంద్రం నుండి బిజెపి కార్యకర్తలు ముఖ్య నాయకులు బిబి పాటిల్ కు మద్దతుగా వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఎంపి బిబి పాటిల్, జతీయ ఓబీసీ అధ్యక్షులు లక్ష్మణ్, ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.



ఈ కార్యక్రమంలో బిజెపి సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు గోదావరి అంజిరెడ్డి, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు అరుణ తార, టేక్మాల్ మండల కేంద్రం నుండి మండల ప్రధాన కార్యదర్శి కుమ్మరి సిద్ధిరాములు, ఉపాధ్యక్షులు వడ్డె రాములు, కోశాధికారి దుర్గాప్రసాద్, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎల్లుపేట రాజు, గిరిజన మోర్చా అధ్యక్షులు సేనాపతి, యువమోర్చా అధ్యక్షులు పవన్, టేక్మాల్ పట్టణ అధ్యక్షులు దొడ్ల నాగరాజు, మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన బూత్ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చిరువ్యాపారుల సమస్య పై వనపర్తి మున్సిపాల్ కమీషనర్ కి వినతిపత్రం

**- అందజేసిన కాంటెస్టెండ్ స్వతంత్ర ఎమ్మెల్యే దయానంద్ ముదిరాజ్**

వనపర్తి ప్రతినిధి, ఏప్రిల్ 22(తీన్మార్ న్యూస్): వనపర్తి నియోజకవర్గంలో కాంటెస్టడ్ స్వతంత్ర ఎమ్మెల్యే అభ్యర్థి దయానంద్ ముదిరాజ్ చిరు వ్యాపారుల సమస్యలపై మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ రావు కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనపర్తి పట్టణం లో రాజీవ్ చౌక్ ప్రాంతం లో 40 సంవత్సరాల చిరువ్యాపారం చేస్తూ జీవనం సాగించే వారిని రోడ్ కటింగ్ లో భాగం గా వాటిని తొలగించారు. ఈమధ్య కాలం లో కొందరు వ్యక్తు లు ఇష్టారీతి లో షెడ్లు, డబ్బాలు నిర్మించుకుంటున్నారు. ఇలా నిర్మించు కోవడం వల్ల మిగతా వారు ఉపాధి కోల్పో తునం అని చిరు వ్యాపారులు దయానంద్ ముదిరాజ్ ను ఆశ్రయించారు.

ఈ అంశం పై మున్సిపల్ అధికారులు స్పందిచి చిరు వ్యాపారులందరికి



న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

# ప్రజాపాలన విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

**- బీఆర్ఎస్ అభ్యర్థి గెలుపుకై ప్రతి కార్యకర్త కృషిచేయాలి**

**- మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని, పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. సోమవారం సంగెం మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండ, నార్లవాయి, ముమ్మిడివరం, మొండ్రాయి, గొల్లపల్లి, పల్లారుగూడ, వి.ఆర్.ఎన్ తండ, పోచమ్మతండ గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పార్టీ చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద కాంగ్రెస్ కు లేదు. డిసెంబర్ 9 పోయి 4 నెలలు అయింది..ఇచ్చిన హామీలు ఏమైనయ్ సిఎం రైతులకు నట్టేట ముంచి, కష్టాలపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. రెండు లక్షల రుణమాఫీ ఎటుపోయింది. మహిళలకు ఇస్తానన్న 2500 ఎటుపోయాయ్, తులం





బంగారం ఏటుపోయింది.. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనకు బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త భాద్యతగా ప్రజలకు వివరించాలి. %ఎ%గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను కార్యకర్తలు గ్రహించి ఈ ఎన్నికల్లో ముందుకెళ్లాలి. ప్రతి కార్యకర్త భాద్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను అడగాలన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. కేసీఆర్ పాలనే బాగుండేదని గ్రామాలలో చర్చ జరుగుతున్నది. ఇచ్చిన హామీల నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారు. పార్టీలో ఉండి ఉన్నతమైన పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజలు విశ్వసించారు. వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ అభ్యర్థి డా.మారేపల్లి సుధీర్ కుమార్ గెలుపు ఖాయం.పరకాల నుండి భారీ మెజార్టీ ఇవ్వడం ఖాయం అని అన్నారు. ఈ సమావేశాల్లో రెడ్ క్రాస్ చైర్మన్,జిల్లా నాయకులు నిమ్మగడ్డ వేంకటేశ్వర రావు, మండల పార్టీ అధ్యక్షులు పసునూరి సారంగపాణి, జడ్పీటిసి గూడ సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపిపి బుక్క మల్లయ్య, మండల కో ఆప్షన్ మన్సూర్ అలీ, నాయకులు పులుగు సాగర్ రెడ్డి, జక్క మల్లయ్య,పూజారి గోవర్ధన్, సుతారి బాలకృష్ణ, ఉండీలా రాజు, కక్కర్ల సదానందం, ఎంపిటిసిలు, మాజీ సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి మొగుల్లపెల్లి మాజి సర్పంచ్ మోతే ధర్మన్న

**కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ**

**పూర్వవైభవం దిశగా కాంగ్రెస్ అడుగులు**

**రాలిపోతున్న గులాబీ రేకులు**

**వరుసగా బీఆర్ఎస్ ను వీడుతున్న నేతలు**

భూపాలపల్లి, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): లోక్ సభ ఎన్నికల ముందు భూపాలపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కు షాక్ ల మీద షాక్ లు తగులుతున్నాయి. ఒక్కొక్కరుగా ఆ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకుంటున్నారు. మొగుళ్లపల్లి మాజీ సర్పంచ్ మోటే ధర్మన్న తన అనుచరులతో కలిసి సోమవారం బీఆర్ఎస్ ను వీడి సొంతగూటికి వెళ్లారు. భూపాలపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే గండ్ర



సత్యనారాయణ రావు వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. మోటే ధరన్న వెంట కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రబెల్లి పున్నం చందర్ రావు, ఏలేటి శివ రెడ్డి, క్యాతరాజు సాంబమూర్తి జిల్లా మండల నాయకులు తదితరులున్నారు.

# ఇండిపెండెంట్ వరంగల్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**పోటీ చేయనున్న స్వేరో స్టూడెంట్స్ యూనియన్ మాజీ జిల్లా అధ్యక్షులు**

వరంగల్, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): సార్వత్రిక ఎన్నికలలో వరంగల్ ఎస్సీ పార్లమెంట్ అభ్యర్థిగా బొచ్చు రాజు స్వేరో సోమవారం కలెక్టర్ ప్రావిణ్యకి నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని దృఢ సంకల్పంతో ఒక విద్యార్థి నాయకుడిగా మన చుట్టూ ఉన్న సమాజంలోనీ వివక్షను పారద్రోలానే లక్ష్యంతో విద్యార్థులు కూడా రాజకీయాల్లోకి వచ్చి ప్రజలకు సేవ చేసే అవకాశం ఉంటుంది అనే భావనతో మొదటిసారి ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేయడానికి నన్ను ప్రతిపాదించిన నా తోటి స్వేరోలకు ప్రత్యేక ధన్యవాదాలు అన్నారు. ఎంపీ అభ్యర్థిగా వరంగల్ పార్లమెంట్ పరిధిలో ఉన్న ఏడు నియోజకవర్గాల ప్రజల సమస్యలను తీర్చడం కోసం స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్నాను నన్ను



ఆశీర్వదించండి అని కోరారు. ఈ కార్యక్రమంలో ఒంటెరు చక్రి, శనిగరపు రాజేంద్రప్రసాద్ ,కోడెపాక సనత్, బొచ్చు రాణి, కోడేపాక సచిన్, తిక్క దినేష్, సీపతి తిరుపతి, మట్టే ఆనంద్,తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



పరకాల, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య, మరియు స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరిని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. పరకాల నియోజకవర్గంలోని పరకాల మండలం పట్టణం చెందిన కాంగ్రెస్ పార్టీకి ఓట్లను బూతు స్థాయిలో ఎక్కువ వేయించి అభ్యర్థి కోసం కృషి చేయాలని, మెజార్టీతో గెలిపించాలని వారు మాకు సూచించి పనిచేయలని చెప్పడం జరిగిందని నాయకులు అన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ పరకాల మండల, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బొమ్మకంటి చంద్రమౌళి పరకాల పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేరిపెల్లి మొగిలిలు ఉన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి

## ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



ములుగు, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన (18) దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించుటకు సంబంధిత శాఖల అధికారులకు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డిఎం సివిల్ సప్లయి రాంపతి, ఎల్ డి ఎం రాజ్ కుమార్, ఎస్సీ కార్పొరేషన్ ఈడి తుల రవి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ చందర్, డిఈఓ పాణిని, ఇతర అధికారులు, అర్జిదారులు పాల్గొన్నారు.

# సభా స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేలు రేవూరి, కడియం, నాయిని



హన్మకొండ, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): ఈ నెల 24న కాజీపేట మండలం మడికొండ ఈనాడు కార్యాలయం ఎదురుగా నిర్వహించనున్న వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ భారీ భహిరంగ సభా స్థలాన్ని కాంగ్రెస్ నేతలు పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పరిశీలించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరువనున్న నేపథ్యంలో సభ ఏర్పాట్లపై చర్చించారు. సభ ఏర్పాట్లలో ఎక్కడా ఎలాంటి లోటు పాట్లు లేకుండా, సభకు వచ్చే ప్రజలకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చూడాలని నేతలకు సూచించారు. వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు భారీగా తరలివచ్చి భహిరంగ సభను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన యువ నేత ధనసరి సూర్య



మంగపేట, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): సోమవారం మంగపేట మండల బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గ్రామ అధ్యక్షులు సున్నమానంద్ పెద్ద కుమారుడు ప్రభాకర్ సునీతల వివాహానికి ముఖ్యఅతిథిగా హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ శ్రీమతి దనసరి అనసూయ సీతక్క కుమారులు రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ మహబూబాబాద్ పార్లమెంట్ యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ యువనేత శ్రీ దనసరి సూర్య ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కమిటీ చైర్మన్, మంగపేట మండల పార్లమెంట్ ఇంచార్జ్ పూజారి సురేందర్ బాబు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, మంగపేట మండల పార్లమెంట్ ఇంచార్జ్ ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా హ్యూమన్ రైట్స్ & ఆర్టిఐ చైర్మన్, కన్నాయిగూడెం మండల పార్లమెంట్ ఇంచార్జ్ బండా జగన్మోహన్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ అధ్యక్షులు ఇస్సర్ ఖాన్, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, మండల వర్కింగ్ కమిటీ అధ్యక్షులు చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, కొంకటి సాంబశివరావు, ఏటూరు నాగారం సొసైటీ వైస్ చైర్మన్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, యూత్ మండల ప్రధాన కార్యదర్శి బాడిషా ఆదినారాయణ, నరసింహ సాగర్ గ్రామ అధ్యక్షులు తాతినేని హరికృష్ణ, బొచ్చు వెంకన్న, కొమరం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ దాఖలు చేసిన డాక్టర్ కడియం కావ్యా



వరంగల్, ఏప్రిల్ 22 (తీన్మార్ న్యూస్): వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తోలి సెట్ నామినేషన్ ను డాక్టర్ కడియం కావ్య దాఖలు చేశారు. మొదటగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి భద్రకాళి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన అనంతరం ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, నాయిని రాజేందర్ రెడ్డి, గండ్ర సత్యనారాయణ, కేఆర్ నాగరాజు, దొమ్మటి సాంబయ్యతో కలిసి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యలయంలో వరంగల్ పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్యకి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ కడియం కావ్య నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు.

# విద్యార్థులు మానసిక ఒత్తిడిని జయించాలి

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య



ములుగు, మార్చి 22 (తీన్మార్ న్యూస్): ఈనెల 24వ తారీఖున ఇంటర్మీడియట్ ప్రథమ మరియు ద్వితీయ పరీక్ష ఫలితాలు విడుదల అవుతున్న దృష్ట్యా, విద్యార్థులు పరీక్షల్లో ఫెయిల్ అయితే, తీవ్రమైన మానసిక ఒత్తిడికి లోనుకాకూడదని, తిరిగి మళ్లీ పరీక్ష రాసి పాస్ అయ్యే అవకాశాలు ఉన్నాయని, ఆత్మహత్యలకు పాల్పడకూడదని, విద్యార్థులు మనో ధైర్యంతో మానసిక ఒత్తిడిని జయించాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ అప్పయ్య ఒక ప్రకటనలో జిల్లాలోని విద్యార్థులందరికీ పిలుపునిచ్చారు. ఎవరైనా విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురి అయినట్లయితే వారు జిల్లాలో అందిస్తున్న టెలి మానస సేవలను ఉపయోగించుకోవాలని, వారు వెంటనే టోల్ ఫ్రీ టెలి మానస కాల్ సెంటర్ 14416 నంబర్ కు కాల్ చేసి సంప్రదించాలని లేదా ములుగు జిల్లా ఆస్పత్రిలో మానసిక ప్రత్యేక వైద్య నిపుణులు అందుబాటులో ఉన్నారని, వారిని సంప్రదించాలని వారికి కౌన్సిలింగ్ సేవలు ఉచితంగా అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పరీక్ష ఫలితాల పట్ల వారిని మానసిక ఒత్తిడికి గురి చేయవద్దని, పిల్లల పట్ల వారు బాధ్యతాయుతంగా ఉండి వారికి మనోనిబ్బరాన్ని, ధైర్యాన్ని, కలిగించాలని టేలి మానస టోల్ ఫ్రీ నెంబర్ను ఉపయోగించుకోవాలని తెలిపారు.

# దేశంలో 30 శాతం మందికి బిపి లేదు: ఐసిఎంఆర్

న్యూఢిల్లీ ఏప్రిల్ 22: బ్లడ్ ప్రెషర్(బిపి)పై ఐసిఎంఆర్, ఎన్ సిడిఐఆర్, చేసిన అధ్యయనంలో ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. దేశంలో ప్రతి 10 మందిలో ముగ్గురు బిపి చెకప్ చేయించుకోలేదు, ముఖ్యంగా 18 నుంచి 54 ఏళ్ల మధ్య ఉన్న వారని ఐసిఎంఆర్ తెలిపింది. ఈ విషయానిన ఇటీవల ప్రచురించిన నివేదికలో పేర్కొంది.దక్షిణ భారత దేశంలోనే అత్యధికంగా సగటున 76 శాతం మంది బిపి పరీక్ష జీవిత కాలంలో ఒక్కసారైనా చేయించుకున్నారు.

లక్షద్వీప్ లో 91 శాతం, కేరళలో 89 శాతం మంది, తమిళనాడులో 83 శాతం మంది బిపి చెకప్ చేయించుకున్నారు. కాగా ఉత్తర భారత దేశంలో 70 శాతం మంది బిపి చెకప్ చేయించుకున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఎంపీ, ఛత్తీస్ గఢ్, గుజరాత్, రాజస్థాన్, ఒడిశా, జార్ఖండ్, నాగాలాండ్ వంటి రాష్ట్రాల్లో బిపి చెకప్ చాలా తక్కువ మంది చేయించుకున్నట్లు వెల్లడయింది.'హై బ్లడ్ ప్రెషర్' అంటే ధమనుల్లో ఉండాల్సిన దానికంటే రక్తపు ఒత్తిడి ఎక్కువ ఉండటం. ఇది గుండె పోటు, పక్షవాతం, కిడ్నీ ఫెయిల్యూర్ వంటి వాటికి దారి తీస్తుందని డాక్టర్లు అంటున్నారు.

# అమ్మను మరిచిపోలేం.. ఆవకాయను మరచిపోలేం

హైదరాబాద్, ఏప్రిల్ 22: వేడి వేడి అన్నంలో కాస్త ఆవకాయ వేసుకుని కొంచెం నెయ్యి తగిలించి కలిపి తింటే ఆ రుచే వేరు. వేసవి వచ్చిందంటే మన అమ్మమ్మ పెట్టిన ఆవకాయ పచ్చడే గుర్తొస్తుంది. ప్రస్తుతం పనుల బిజీ, ఫాస్ట్ కల్చర్ కారణంగా ఆనాటి ఆవకాయ రుచిని మరిచిపోతున్నాం. ఎక్కువగా టమాటా, గోంగూర, మామిడి వంటి పచ్చళ్లు బయటనే కొంటున్నాం. ఈ క్రమంలో అమ్మమ్మ చేసే కొత్త ఆవకాయను మిస్ అవుతున్నాం అనుకునే వారికి టీఎస్ఆర్టీసీ (ఒబతీబిఇ) గుడ్ న్యూస్ చెప్పింది. రుచికరమైన అమ్మమ్మ చేతి ఆవకాయ పచ్చడిని మీ బంధువులు, స్నేహితులకు సులువుగా పంపించేలా ఏర్పాట్లు చేసింది. ఈ మేరకు ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. సమీపంలోని టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్ల ద్వారా ఆవకాయ పచ్చడిని బంధుమిత్రులకు పంపించవచ్చని తెలిపారు. తెలంగాణతో పాటు టీఎస్ఆర్టీసీ బస్సు సర్వీసులు తిరిగే ఏపీ, కర్ణాటక, తమిళనాడు, మహారాష్ట్రలకు ఆవకాయ పచ్చడిని సంస్థ డెలివరీ చేస్తుందని చెప్పారు. పూర్తి వివరాలకు కాల్ సెంటర్ నెంబర్లు 040 – 23450033, 040 – 69440000, 040 – 69440069 ను సంప్రదించాలని సూచించారు.

మరోవైపు, శ్రీరామనవమి సందర్భంగా భద్రాచలంలో జరిగిన శ్రీ సీతారామచంద్రుల కల్యాణ తలంబ్రాల బుకింగ్ గడువును టీఎస్ఆర్టీసీ పొడిగించింది. తొలుత ఈ నెల 18 వరకే భక్తులకు బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా.. ఈ నెల 25 వరకూ బుక్ చేసుకోవచ్చని సంస్థ ఎండీ సజ్జనార్ ట్వీట్ చేశారు. విశిష్టమైన రాములోరి కల్యాణ తలంబ్రాలు రూ.151లకే పొందే సదవకాశాన్ని వినియోగించుకోవాలని అన్నారు. కాగా, ఈ నెల 17న రామనవమి సందర్భంగా భద్రాచలంలో నిర్వహించిన సీతారాముల కల్యాణ తలంబ్రాలను భక్తులకు నేరుగా ఇంటికే అందించేలా ఆర్టీసీ చర్యలు చేపట్టింది. టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్ విభాగం వెబ్ సైట్ ఫ్త్రబిబిజూబ://లిలిలి.బిబతీబిఇ‌శ్రీనీణతిబబితిఇ‌బ.తిని ను సందర్శించి తలంబ్రాలు బుక్ చేసుకోవాలని సజ్జనార్ తెలిపారు. అలాగే, ఆఫ్ లైన్ లో తలంబ్రాలు బుక్ చేసుకోవాలనుకునే వారు 040 – 23450033, 040 – 690000, 040 – 694400669 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

తలంబ్రాల బుకింగ్ ఇలా

– రాములోరి కల్యాణ తలంబ్రాల బుకింగ్ ను టీఎస్ఆర్టీసీ లాజిస్టిక్స్ విభాగం సైట్ లో అందుబాటులో ఉంచారు. తొలుత ఫ్త్రబిబిజూబ:// లిలిలి.బిబతీబిఇ‌శ్రీనీణతిబబితిఇ‌బ.తిని కు వెళ్లి.. తలంబ్రాలు బుకింగ్ అనే ఆప్షన్ ఎంచుకోవాలి.

– ఆ తర్వాత మీ చిరునామా, ఇతర వివరాలను ఎంటర్ చేయాలి. తర్వాత తలంబ్రాలు ఎన్ని ప్యాకెట్లు కావాలో ఎంచుకోవాలి. ఒక్కో ప్యాకెట్ ధర రూ.151గా నిర్ణయించారు.

– అన్ని వివరాలు పూర్తి చేసిన తర్వాత ఆన్ లైన్ పేమెంట్ ఆప్షన్ ఎంచుకోవాలి. యూపీఐ ద్వారా పేమెంట్ చెయ్యొచ్చు.

– పేమెంట్ చెల్లించిన తర్వాత బుకింగ్ సక్సెస్ అయినట్లు ఓ ట్రాన్సాక్షన్ నెంబర్ తో ఆర్టీసీ నుంచి ఓ మెసేజ్ వస్తుంది. ఆ తర్వాత మీ చిరునామాకు కల్యాణ తలంబ్రాలు వస్తాయి.

– అటు, ఆఫ్ లైన్ లో తలంబ్రాలు బుక్ చేసుకోవాలనుకునే భక్తులు టీఎస్ఆర్టీసీ కాల్ సెంటర్ల నెంబర్లైన 040 – 23450033, 040 – 690000, 040 – 694400669ను సంప్రదించి వివరాలు తెలపాలి.

# శ్రీలంక తెగ, భారత జాతి జనాభాకు జన్యు సంబంధం

## – సీసీఎంబీ అధ్యయనం



హైదరాబాద్: సీఎస్ఐఆర్–సెంటర్ ఫర్ సెల్యులార్ అండ్ మాలిక్యులర్ బయాలజీ( సీసీఎంబీ) కొత్త అధ్యయనంలో ఆసక్తికర విషయం వెల్లడైంది. ఇది శ్రీలంకలోని ఆదిమ ప్రజలు, స్థానిక సమూహం అయిన వెద్దాలు.. భారత్‌లోని జాతి జనాభా మధ్య పురాతన జన్యు సంబంధాలను కనుగొన్నది. హైదరాబాద్‌లోని సీఎస్ఐఆర్–సీసీఎంబీలో పరిశోధకులు డాక్టర్ కె తంగరాజ్ మాట్లాడుతూ.. "శ్రీలంకలో అతి తక్కువ అధ్యయనం చేయబడిన స్థానిక జనాభా వెద్దాలు. వారి ప్రత్యేక భాషా, సాంస్కృతిక లక్షణాల కారణంగా శాస్త్రవేత్తలు, చరిత్రకారులు చాలా కాలంగా ఆసక్తిని కలిగి ఉన్నారు" అని తెలిపారు. అధ్యయనంలో భాగమైన 10 మంది పరిశోధకులలో తంగరాజ్ ఒకరు.

దగ్గరి భాషా సారూప్యతలు లేనప్పటికీ, దేశీయ జనాభా భారతదేశంలోని జాతి జనాభాతో గణనీయమైన జన్యుపరమైన సంబంధాన్ని పంచుకున్నదని పరిశోధన సూచిస్తున్నది. "మా ఆటోసోమల్ విశ్లేషణలు వివిధ భాషలు మాట్లాడే వెద్దా, భారతీయ జాతుల మధ్య సన్నిహిత జన్యు సంబంధాన్ని సూచిస్తున్నాయి. ఇది భాషా వైవిధ్యాలకు పూర్వం ఉన్న లోతైన పాతుకుపోయిన చరిత్ర వైపు చూపుతున్నది" అని వారణాసిలోని బనారస్ హిందూ విశ్వవిద్యాలయం (బీహెచ్‌యూ) మాలిక్యులర్ ఆంత్రోపాలజిస్ట్ ప్రొఫెసర్ జ్ఞానేశ్వర్ చౌబే అన్నారు. కొలంబో యూనివర్శిటీకి చెందిన ప్రధాన రచయిత డాక్టర్ రువాండి రాణాసింగ్ మాట్లాడుతూ.. "వెద్దా జనాభా జన్యు ప్రవాహానికి ఇటీవల అడ్డంకి ఎదురైందని అధ్యయనం ప్రతిపాదించింది. దీని ఫలితంగా పొరుగున ఉన్న సింహాళీయులు, శ్రీలంక తమిళ జనాభా నుంచి పరిమిత జన్యు ప్రవాహంతో ప్రత్యేకమైన జన్యు అలంకరణ ఏర్పడింది" అని తెలిపారు. ఈ పరిశోధన శ్రీలంక, విస్తృత దక్షిణాసియా ప్రాంత జనాభా చరిత్రపై కొత్త దృక్కోణాలను అందిస్తుందని నిపుణులు చెప్తున్నారు. వెద్దా..

వారి చుట్టూ భారీ సాంస్కృతిక, భాషాపరమైన మార్పులు ఉన్నప్పటికీ వారి జన్యు గుర్తింపును ఎలా సంరక్షించుకున్నారో అధ్యయనం వెల్లడిస్తున్నది. సీసీఎంబీ డైరెక్టర్ డాక్టర్ వినరు నందికూరి మాట్లాడుతూ.. దక్షిణాసియాలోని జన్యు వైవిధ్యాన్ని బాగా అర్థం చేసుకోవటానికి, వెద్దా ప్రజల ప్రత్యేకమైన సాంస్కృతిక, జన్యు వారసత్వంపై లోతైన ప్రశంసలను పెంపొందించడానికి అంతర్దృష్టులు సహాయపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

# 'లివర్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలి'

## – వర్ల్డ్ లివర్ డే సందర్భంగా గ్లెనిగల్స్ ఆస్పత్రిలో అవగాహన




సిటీ: లివర్ వ్యాధుల పట్ల అప్రమతంగా ఉండాలని లివర్ సంబంధిత వ్యాధులను ప్రాథమిక దశలోనే గుర్తించి సరైన చికిత్స అందిస్తే లివర్ క్యాన్సర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రమాదకర పరిస్థితులకు దారితీయకుండా జాగ్రత పడ వచ్చని వరల్డ్ లివర్ డే థీం ప్రకటించింది. ఈ సందర్భంగా గ్లెనిగల్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో శుక్రవారం సైక్లథాన్, వాకథాన్ నిర్వహించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్లెనిగల్స్ ఆస్పత్రిలో సీసీఈఓ డాక్టర్ నాగేష్ రావు మాట్లాడుతూ గ్లెనిగల్స్ ఆస్పత్రిలో 1000 పైగా లివర్ మార్పిడి శస్త్రచికిత్సలను విజయవంతంగా నిర్వహించిన ఏకైక సెంటర్ అన్నారు. దక్షిణ భారతదేశంలోనే మొట్ట మొదటి సారిగా లివర్ మార్పిడి చేసిన ఘనత, మల్టీ ఆర్గాన్ (కిడ్నీ, కాలేయం) మార్పిడి, నగరంలో స్ప్లిట్ లివర్ మార్పిడి , చిన్నారికి మోనో సెగ్మెంట్ కాలేటయ మార్పిడిని తొలిసారిగా నిర్వహించిన ఘనత గ్లెనిగల్స్ ఆస్పత్రి సొంతమన్నారు. అనంతరం సీనియర్ హెపటాలజిస్ట్, లివర్ ట్రాన్స్‌ప్లాంట్ ఫిజీషియన్ డాక్టర్ చందన్‌కుమార్ మాట్లాడుతూ లివర్ సంబంధ వ్యాధులకు ప్రధానంగా అల్కహాల్, ఫ్యాటీలివర్, ఊబకాయం వంటి కారణాలు ప్రధానంగా చెప్పవచ్చన్నారు. లివర్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండటంతో పాటు రెగ్యులర్‌గా లివర్ చెకప్‌లు చేయించుకుంటూ ఫ్యాటీ లివర్ నుంచి కాపాడుకోవాలని లివర్ ట్రాన్స్‌ప్లాంట్ అండ్ హెచ్ పీబీ సర్జన్ డాక్టర్ అమర్నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ సైక్లింగ్ గ్రూప్ ఆధ్వర్యంలో సైక్లథాన్, ప్రజ లు, డాక్టర్లతో కలిసి వాకథాన్‌లను నిర్వహించారు.

# కంచెలు లేని ట్రాన్స్ పార్మర్స్..?

## – మృత్యువాత పడుతున్న మూగజీవాలు
## – పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు



మల్హర్ రావు: మండల కేంద్రమైన తాడిచెర్లతోపాటు పలు గ్రామాల్లో కంచెలు లేని ట్రాన్స్ పార్మర్స్ ప్రమాదంలో మూగజీవాలు యథేచ్ఛగా మృత్యువాత పడుతున్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు పశువుల కాపర్లు, యజమానులు వాపోతున్నారు. రెండు,మూడు రోజులకొక్క మూగజీవి విద్యుత్ షాక్ ద్వారా మరణిస్తుట్లుగా పశువుల కాపర్లు చెబుతున్నారు. విద్యుత్ ప్రదాలకు మూగజీవాల చనిపోతూ పశు పోషకులు నష్టపోతున్న నేపథ్యంలో ప్రమాదకరమైన ట్రాన్స్ పార్మర్స్ చుట్టూ కంచెలు ఏర్పాటు చేయాలని సంబంధించిన అధికారులకు పశు యజమానులు ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

ఇందుకు సాక్షాత్తు నిదర్శనమే ఆదివారం తాడిచెర్ల గ్రామానికి చెందిన గొడుగు రవి రూ.40 వెలు విలువ గల పాడి ఆవు మేత మేసుకుంటు వెళ్లి ప్రమాదవశాత్తు బిసి కాలనిలో కంచె లేకుండా ఉన్న ట్రాన్స్ పార్మర్ సపోర్టు వైర్ కు ప్రమాదవశాత్తు ఆవు తగలడంతో విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే ఆవు మృతిచెందింది.దీంతో ఆవు యజమాని కన్నీరుమున్నీరైయ్యాడు. ప్రధాన రహదారులు ప్రక్కనున్న ట్రాన్స్ పార్మర్స్ కు విద్యుత్ శాఖ అధికారులు కంచెలు ఏర్పాటులో నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో ముగజావాల ప్రాణాలు గాలిలో కలుస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశాడు. ఆర్థికంగా తనకు నష్టం జరిగిందని, ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని విజ్ఞప్తి చేశాడు. తాడిచెర్లలో ఎక్కువగా పెంజర్ కట్టకు ప్రక్కనున్న ట్రాన్స్ పార్మర్ కు తగిలి అనేక ముగజివాలు హరించాయన్నాని పలువురు ఆరోపిస్తున్నారు.

## కన్నాల వాసులకు ఉత్తమ సేవా అవార్డులు

కమాన్ పూర్ : పాలకుర్తి మండలం లోనికన్నాల గ్రామానికి' సేవ రత్న' అవార్డు పురస్కారాల పంట పండింది .బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ మొదటి వార్షికోత్సవ సభలో సామాజిక స్వచ్ఛంద సేవకులను గుర్తించి పురస్కారాలకు ఎంపిక చేయగా పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన స్వచ్ఛంద సేవకులు ఆరుగురిని ఈ అవార్డులు వరించాయి.. సేవకు నిజాయితీకి మారుపేరైన కన్నాల గ్రామంలోని 108లాగా స్పందించే సేవ భావం ఉన్న వారిని గుర్తించి ఘనంగా అవార్డులతో అభినందించారు.. అవార్డులు దక్కిన వారిలో 1. దళితరత్న డాక్టర్ దేవీ లక్ష్మి నరసయ్య (సేవా వాచస్పతి అవార్డు) 2. తిరునహరి శ్రీనివాస్ అయ్యగారు (పురోహిత సేవా మిత్ర అవార్డు) 3. ఎండి సాజిద్ పాషా(యువ సేవరత్న) 4. ఎండి .ఇబ్రహీం (సేవా మిత్ర) 5. బూర్ల మల్లేశం (వైద్య సేవ రత్న) 6. దేవి రోహిత్ (రైసింగ్ యంగ్ లీడర్ ).. అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ చాలామంది గ్రామంలో సేవా భావం కలిగిన వారు ఉన్నారని నిజాయితీ కలిగిన పౌరులు ఉన్నారని ఏదైనా ఆపద వస్తే ఒకరికొకరు తోడుగా అండగా నిలబడతారనీ మాది కన్నాల గ్రామం అని చెప్పుకోవడం మాకు చాలా గర్వంగా ఉంటుంది మేము మా వంతుగా మాకు తోచినంత కొంత సహాయం చేశామని ఈ యొక్క సేవాభావాన్ని సోషల్ మీడియా మరియు పత్రిక ప్రకటన ద్వారా పేపర్ కటింగ్స్ వీడియోస్ పరిశీలించి బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ గుర్తించి ఇంత పెద్ద అవార్డులు ఇచ్చే సన్మానించడం మాపై మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ప్రత్యేకంగా మా కన్నాల గ్రామానికి సేవలు అందుతాయని బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్స్ బూసశ్రావణి– ప్రదీప్ దంపతులు తెలిపారు. కాగా బూస లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ వారు తమల్ని గుర్తించి ఈ అవార్డు ఎంపిక చేసి అవార్డు అందజేసినందుకు చైర్మన్ వైస్ చైర్మన్ ప్రదీప్ మరియు శ్రావణి లకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## సీపీఐ ఆఫీసులో భట్టి ఉండగానే నిలిచిన విద్యుత్తు సరఫరా

హైదరాబాద్: 'రాష్ట్రంలో కరెంట్ కోతల్లేవు.. ఉన్నాయంటూ సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారు.' అని మీడియా సమావేశంలో డిప్యూటీ సీఎం, విద్యుత్తు శాఖ మంత్రి భట్టి విక్రమార్క అసహనం వ్యక్తం చేసి 24 గంటలు తిరగక ముందే స్వయంగా ఆయనకే విద్యుత్తు కోత సెగ తగిలింది. హైదరాబాద్ హి మాయత్‌నగర్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయంలో ఆ పార్టీ నేతలతో భట్టి విక్రమార్క భేటీ అయ్యారు. సమావేశం జరుగుతుండగా సాయంత్రం 6.45 గంటలకు సీపీఐ కార్యాలయంతోపాటు పరిసరాల్లో విద్యుత్తు సరఫరా నిలిచిపోయింది. కొద్దిసేపటి తర్వాత పరిసర ప్రాంతాల్లో కరెంటు వచ్చినా సీపీఐ ఆఫీస్‌కు మాత్రం రాలేదు. దీంతో భట్టి, సీపీఐ నేతలు పావుగంటకు పైగా చీకట్లోనే ఉండాల్సి వచ్చింది. దీనిపై విద్యుత్తు శాఖ అధికారులు ట్విట్టర్‌లో స్పందించారు. సీపీఐ ఆఫీస్‌లో విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలిగిందని, సుమారు 15 నిమిషాల్లోనే పునరుద్ధరించామని పోస్టు చేశారు.

## ఆల్వాల్ ట్రాఫిక్ ఏసిపి ప్రెస్ మీట్

మేడ్చల్: రోడ్డు ప్రమాదాలు దృష్టిలో ఉంచుకొని ఆల్వాల్ ట్రాఫిక్ ఏసిపి వెంకట్ రెడ్డి ప్రెస్ మీట్ లో పలు ప్రమాదాలపై ఓవర్ స్పీడ్ డ్రంక్ అండ్ డ్రైవ్ డ్రైవింగ్ సిగ్నల్ జంప్ సెల్ఫోన్ డ్రైవింగ్ వంటి ప్రమాదాలు అట్టి డ్రైవింగ్ లపై సెక్షన్ 304 ఐపిసి సెక్షన్ కింద కేసు నమోదు చేసి జైలుకు పంపుతాము అన్నారు. రాంగ్ డ్రైవింగ్ చేసినట్లయితే 336 ఐపిసి సెక్షన్ పెట్టడం జరుగుతుంది వాహనదారులు సెంట్రల్ మీడియా పాయింట్ వద్ద వాహనాలు యూటర్న్ చేసుకోవాలని అన్నారు నెంబర్ ప్లేట్ లేని వాహనాలు నడిపితే వారిపై 419 సెక్షన్ కింద కేసు నమోదు చేయడం జరుగుతుంది 18 సంవత్సరాల లోపు వాహనాలు నడిపిన వారితోపాటు వారి తల్లిదండ్రులు వాహనదారునిపై మూడు నెలలు జైలు శిక్ష 5000 రుసుము డ్రంక్ అండ్ డ్రైవ్ చేస్తూ పట్టుబడ్డ వారిపై కోర్టులో జరిమానాతో పాటు జైల్ శిక్ష విధిస్తారు. షాప్ యజమాన్యులపై ఫుట్పాత్తులు ఆక్రమించినట్టయితే 302 జిహెచ్ఎంసి యాక్టివ్ మరియు 341 ఐపిఎల్ ఐపిసి సెక్షన్ కింద పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేయబడుతుందని అన్నారు పబ్లిక్ రోడ్లపై . డ్రైవింగ్ చేసేటప్పుడు జాగ్రత్త బాధ్యతగా సురక్షితంగా నడపాలని అన్నారు

## టోర్నమెంట్లు క్రీడాకారులకు మరింత ప్రోత్సాహాన్ని ఇస్తాయి

**– సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి**

ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ సిబి రాజు మెమోరియల్ ట్రోఫీ పేరుతో ఏర్పాటు చేసిన మెన్స్ అండ్ ఉమెన్స్ టెన్నిస్ టోర్నమెంట్ శుక్రవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో గెలుపొందిన మహిళా క్రీడాకారులకు నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఇండియన్ బ్యాడ్మింటన్ ప్లేయర్ సాత్విక్ సాయిరాజ్ తో కలిసి గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అంతర్జాతీయ స్థాయిలో ఫిలింనగర్ కల్చరల్ సెంటర్ లో టోర్నమెంట్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. క్రీడాకారులకు ఇది ఎంతో ప్రోత్సాహాన్ని ఇస్తుంది.

తనకు క్రీడలు అంటే ఎంతో ఇష్టమని తెలిపారు. నేను సూపర్ స్టార్ కృష్ణ గారికి వీరాభిమానిని. నేను చూసే అతికొద్ది సినిమాల్లో సూపర్ స్టార్ కృష్ణ గారి సినిమాలే ఎక్కువ. అదేవిధంగా ప్రొడ్యూసర్ మరియు క్లబ్ అధ్యక్షుడు ఆది శేషగిరిరావు గారిని వారు చేస్తున్న కార్యక్రమాల్ని కూడా ఫాలో అవుతూ ఉంటాను అన్నారు. ఈ టోర్నమెంట్ లో సింగిల్స్ విభాగంలో ఆకాంక్ష విన్నర్ గా నిలవగా అభయ వేమూరి రన్నర్‌గా గెలుపొందారు.డబుల్స్ ఫైనల్స్ లో మొదటి స్థానం లో ఆకాంక్ష, యుబరాణి బెనర్జీ నిలవగా రెండో స్థానంలో మేధావి సింగ్, ఆయుషా సింగ్ గెలుపొందారు.

# గోదావరి-కావేరి అనుసంధానం ప్రాజెక్టు.. మన నెత్తిన మరో పోతిరెడ్డిపాడు!

**– గోదావరి–కావేరి అనుసంధానంతో మరో ప్రమాదం**

**– ఇప్పటికే చెన్నైకి తాగునీటి పేరిట ఏపీ జల దోపిడీ**

**– తమిళనాడుకు ఎన్నడూ 10 టీఎంసీలు చేరని వైనం**

**– దారిపొడవునా ఎక్కడికక్కడ నీటిని తోడేస్తున్న ఏపీ**

**– ఏటా కేంద్రం వద్ద తమిళనాడు సర్కారు గగ్గోలు**

**– గోదావరి నుంచి మళ్లించే జలాలకూ అదే దుర్గతి!**

**– జీసీ లింక్ వెనుక బీజేపీ రాజకీయ ప్రయోజనమే**



హైదరాబాద్: కేంద్రంలోని బీజేపీ సర్కారు తలపెట్టిన గోదావరి–కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు తెలంగాణ పాలిట మరో పోతిరెడ్డిపాడులా మారుతుందా? శ్రీశైలం నుంచి చెన్నైకి తాగునీటి సరఫరా పేరిట కృష్ణా జలాలను యథేచ్ఛగా దోపిడీ చేస్తున్న ఏపీ.. ఇకపై గోదావరి జలాలను కూడా అదేవిధంగా మళ్లిస్తుందా? నదుల అనుసంధానం ప్రాజెక్టు నిర్దేశిత లక్ష్యం నెరవేరడం కష్టమేనా? అలాంటి ప్రమాదమే ఉన్నదని హెచ్చరిస్తున్నారు తెలంగాణ ఇంజినీర్లు. నదుల అనుసంధానం ప్రాజెక్టుతో తెలంగాణకు ఒరిగేదేమీ లేకపోగా, గోదావరి జలాలపై హక్కులను సైతం కోల్పోవాల్సిన దుస్థితి దాపురిస్తుందనేది వారి ఆందోళన, ఆవేదన. ఇంజినీర్లు వ్యక్తంచేస్తున్న అభిప్రాయాలకు గత అనుభవాలే కాదు, ప్రస్తుతం కృష్ణా జలాలను ఏపీ తరలించుకుపోతున్న తీరు కూడా బలాన్నిస్తున్నది. సాధ్యాసాధ్యాలను పరిశీలించకుండా రాజకీ య ప్రయోజనాల కోసమే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నదులఅనుసంధానంపై మొండిగా ముందుకెళ్తున్నదని ఇంజినీర్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు.

**ఇదీ పోతిరెడ్డిపాడు కథ**

చెన్నైవాసుల దాహార్తిని తీర్చేందుకు మానవతా దృక్పథంతో కృష్ణా బేసిన్‌లోని నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాలు 5 టీఎంసీల చొప్పున మొత్తంగా 15 టీఎంసీల నీటిని అందివ్వాలని ఒప్పందం కుదిరింది. ఆ నీటి సరఫరా బాధ్యతను కృష్ణా బేసిన్‌లో దిగువన ఉన్న ఉమ్మడి ఏపీ ప్రభుత్వానికి కట్టబెట్టారు. మిగులు జలాల నుంచి ఏటా ఒప్పందం మేరకు నీటిని చెన్నైకి ఇవ్వాల్సి ఉన్నది. అంతవరకు బాగానే ఉన్నా, ఆచరణలో మాత్రం పెద్దన్నపాత్ర ముసుగులో చెన్నైకి తీరని ద్రోహం చేస్తూ.. కృష్ణా జలాల దోపిడీకి తెరలేపారు ఉమ్మడి పాలకులు! తొలుత ఎస్ఆర్‌బీసీ (శ్రీశైలం రైట్ బ్రాంచ్ కెనాల్)ని వ్యూహాత్మకంగా ముందుకు తీసుకొచ్చారు. ఆ తరువాత మొత్తంగా 34 టీఎంసీలను అది కూడా 880 అడుగులు ఉన్నప్పుడు వరద జలాలను తరలించేందుకు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ వ్యవస్థను ఏర్పాటుచేశారు. అక్కడితో ఊరుకోలేదు. అంతకు నాలుగింతల జలాలను ఎస్ఆర్‌బీసీ, కేసీ కెనాల్, నిప్పులవాగు, ఎస్కేప్ చానల్ ద్వారా అక్రమంగా పెన్నా బేసిన్‌కు ఏపీ తరలించుకుపోతున్నది. 880 అడుగుల నుంచే కాదు ఏకంగా 800 అడుగుల నుంచీ నీళ్లను తీసుకుపోయేలా ప్రాజెక్టులను చేపట్టారు.వాస్తవంగా 1,500 క్యూసెక్కుల సామర్థ్యంతో నిర్మించాల్సిన కాలువను తొలుత 11 వేల క్యూసెక్కులకు, ఆ తరువాత 44 వేల క్యూసెక్కులకు, ఇటీవల రాయలసీమ ఎత్తిపోతల పథకం ద్వారా దాని సామర్థ్యాన్ని 88 వేల క్యూసెక్కులకు విస్తరించారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఇదిలా ఉంటే పోతిరెడ్డిపాడు, దాని అనుబంధ ఔట్‌లెట్ల ద్వారా తరలించే జలాలను నిల్వ చేసుకునేందుకు 350 టీఎంసీల సామర్థ్యంతో రిజర్వాయర్లను నిర్మించారంటే ఏపీ జలదోపిడీని ఊహించుకోవచ్చు.

**ఒప్పందం అమలు కాక తమిళనాడు అరిగోస**

ఏపీ జలదోపిడీ సంగతి అలా ఉంటే, చెన్నైకి తాగునీటిని అందించాలన్న నిర్దేశిత ఒప్పందం ఆచరణలో అమలు కాలేదు. అంతర్రాష్ట్ర ఒప్పందాన్ని ఏపీ ప్రభుత్వం దశాబ్దాలుగా కాలరాస్తూ మదరాసీల గొంతును ఎండబెడుతున్నది. ఒప్పందం ప్రకారం కేటాయించిన 15 టీఎంసీల నీటిని శ్రీశైలం నుంచి పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీ నుంచి తెలుగుగంగ కాలువ ద్వారా తొలుత సోమశిల రిజర్వాయర్‌కు, అక్కడి నుంచి కండలేరు రిజర్వాయర్‌కు, ఆపై తమిళనాడులోని పూండి రిజర్వాయర్‌కు తరలించాలి. శ్రీశైలం నుంచి పూండి వరకు 406 కిలోమీటర్లు దూరం ఉంటుంది. కండలేరు–పూండి రిజర్వాయర్ మధ్య దూరం 160–170 కిలోమీటర్లు ఉంటుంది. అయినా, ఒప్పందం మేరకు నీళ్లు ఇవ్వకుండా చెన్నై నగరవాసులను దశాబ్దాలుగా అరిగోస పెడుతున్నది. ఏటా సగటున 100 టీఎంసీలకు మించి కృష్ణాజలాలను పోతిరెడ్డిపాడు ద్వారా మళ్లించుకుంటున్న ఏపీ.. రెండు దశాబ్దాల కాలంలో చెన్నైకి ఏనాడూ 10 టీఎంసీలకు మించిఇచ్చిన పాపానపోలేదు. అందుకు ప్రధాన కారణం దారిపొడవునా ఏపీ కొనసాగించిన జల దోపిడీనే. కాలువల ద్వారా ఆవిరి నష్టాలకు తోడు, ఏపీ రైతులు మోటర్ల ద్వారా నీటిని తోడేయడం వల్ల చెన్నైకి గరిష్ఠంగా ఎనిమిది టీఎంసీలకు మించి చేరడంలేదు. ఈ విషయాన్ని 2005లోనే అప్పటి తమిళనాడు మంత్రి, ప్రస్తుత ఆ రాష్ట్ర సీఎం స్టాలిన్ అప్పటి ఏపీ సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డిని నేరుగా కలిసి విన్నవించుకున్నారంటే పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. ఏపీతో వేగలేక బేసిన్‌లోని కర్ణాటక, మహారాష్ట్రతోపాటు కృష్ణా నదీ యాజమాన్య బోర్డు కు, కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు తమిళనాడు సర్కార్ లెక్కలేనన్ని లేఖలు రాసింది. అయినా తమిళనాడుది అరణ్యరోదనగానే మిగిలిపోయింది. కండలేరు, సోమశిల జలాశయాల్లో నీటి నిల్వలు భారీగా ఉన్నప్పటికీ, కనీసం రెండు టీఎంసీలను కూడా ఏపీ ఇవ్వడం లేదని ఫిర్యాదులు చేసింది. ఏపీ తీరుతో విసిగిపోయిన తమిళనాడు సర్కారు ఒకానొక దశలో చెన్నై తాగునీటి కోసం కండలేరు రిజర్వాయర్ నుంచి పూండి రిజర్వాయర్ వరకు దాదాపు 160–170 కిలోమీటర్ల మేర పైప్‌లైన్ నిర్మాణానికి నాలుగైదు వేల కోట్ల రూపాయలు వెచ్చించేందుకు కూడా సిద్ధపడిందంటే ఏపీ జలదోపిడీ ఏ స్థాయిలో జరిగిందో ఊహించుకోవచ్చు. ఒకదశలో శ్రీశైలం జలాశయం నుంచి పైప్‌లైన్ ద్వారా తరలించుకుపోతామని తమిళనాడు వ్యాఖ్యానించిందంటే, పోతిరెడ్డిపాడు ద్వారా ఏపీ ప్రభుత్వం చేస్తున్న జలదోపిడీని అర్థం చేసుకోవచ్చు. చెన్నై తాగునీటి ఒప్పందం ఆచరణలో ఎంతగా విఫలమైన తీరుకు ఇదో నిదర్శనం.

**నదుల అనుసంధానానికీ అదే గతి!**

కేంద్రం నదుల అనుసంధానం ప్రాజెక్టు సైతం ఆచరణలో అదే తరహాలో మారనున్నదని తెలంగాణ ఇంజినీర్లు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. నదుల అనుసంధానం ప్రాజెక్టు తెలంగాణ పాలి ట మరో పోతిరెడ్డిపాడులా పరిణమిస్తుందని హెచ్చరిస్తున్నారు. ప్రస్తుతం కేంద్రం ప్రతిపాదిస్తున్న గోదావరి–కావేరి అనుసంధానం ప్రాజెక్ట్ ద్వారా ఛత్తీస్‌గఢ్ వినియోగించుకోని 148 టీఎంసీల గోదావరి జలాలను ఇచ్చంపల్లి వద్ద బరాజ్‌ను నిర్మించి అక్కడి నుంచి తొలుత నాగార్జునసాగర్‌కు, ఆపై సోమశిలకు, అక్కడి నుంచి తమిళనాడులోని మమన్‌దూర్ ట్యాంక్‌కు, ఆపై కావేరి ఆనకట్టకు తరలించాల్సి ఉంటుంది. ఇందులో సోమశిల నుంచి తమిళనాడు సరిహద్దు వరకు దాదాపు 376 కిలోమీటర్ల కాలువ తవ్వాల్సి ఉంటుంది. అయితే, కేవలం 160–170 కిలోమీటర్ల మేర పరిధిలోనే ఏటా భారీగా జలదోపిడీకి పాల్పడుతున్న ఏపీ ఇప్పుడు ఊరుకుంటుందా? అనేది ఇంజినీర్ల ప్రశ్న. అంతేకాదు,

చెన్నై ఒప్పందాన్ని రెండు దశాబ్దాలుగా సజావుగా అమలు చేయలేని కేంద్రం 1,078 కిలోమీటర్లకుపైగా ఉన్న గోదావరి–కావేరి అనుసంధానం ప్రాజెక్ట్‌ను ఎలా నియంత్రిస్తుందని ప్రశ్నిస్తున్నా రు. 34 టీఎంసీలకు పోతిరెడ్డిపాడు హెడ్‌రెగ్యులేటరీని పరిమితం చేయలేని కేంద్రం, రివర్ బోర్డు రేపటి రోజున గోదావరి జలాలను ఏపీ అక్రమంగా మళ్లిస్తే ఎలా అడ్డుకుంటాయని నిలదీస్తున్నా రు. నిర్వహణ, నియంత్రణ అసాధ్యమని స్పష్టంచేస్తున్నారు. వెరసి చెన్నై తాగునీటి సరఫరా మాదిరిగానే తుదకు గోదావరి– కావేరి అనుసంధానం కూడా మిగిలిపోతుందని హెచ్చరిస్తున్నా రు. ఈ అనుసంధానం ద్వారా తమిళనాడుకు లాభం చేకూరడం సంగతేమోగానీ, లోయర్ గోదావరి జలాల వినియోగానికి తెలంగాణకు మాత్రం ఇబ్బందులు తప్పవని ఇంజినీర్లు హెచ్చరిస్తున్నారు. అయినా బీజేపీ మాత్రం జీసీ లింక్ అంటున్నదంటే రాజకీయ ప్రయోజనాల కోన మేనని అభిప్రాయపడుతున్నారు.

# మల్లన్నసాగర్ కట్టింది రాష్ట్రం కోసమే.. తప్పయితే నీళ్లెందుకు తీసుకుపోతున్నవ్?

సిద్దిపేట: 'మల్లన్నసాగర్ నిర్మాణంపై ఆరోపణలు చేస్తున్న నవ్వు.. మరి మల్లన్నసాగర్ నీళ్లను ఎందుకు హైదరాబాద్‌కు తీసుకుపోతున్నవ్..' అని సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. మెదక్ అభివృద్ధిని పెద్ద కండ్లు చేసుకొని చూడు

అబద్ధాలకు ఆసార్ అవార్డు ఇస్తే అది రేవంత్‌కే సీఎం రేవంత్‌రెడ్డిపై మాజీ మంత్రి హరీశ్ ఆగ్రహం 'మల్లన్నసాగర్ నిర్మాణంపై ఆరోపణలు చేస్తున్న నవ్వు.. మరి మల్లన్నసాగర్ నీళ్లను ఎందుకు హైదరాబాద్‌కు తీసుకుపోతున్నవ్..' అని సీఎం రేవంత్‌రెడ్డిని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీశారు. 'వందల మంది భూములు లాకున్నాడు.. అని వెంకట్రామిరెడ్డిని అంటున్నావ్.. ఆయన ఏమైనా సొంతానికి తీసుకున్నాడా? ఆయన చేసింది ప్రాజెక్టుల నిర్మాణం కోసం కాదా? అలా చేస్తేనే కదా ఇవ్వాళ లక్షలాది ఎకరాలకు సాగు నీరు అందుతున్నది. మల్లన్నసాగర్ కట్టడం వల్లే వేల ఎకరాలకు సాగునీరు అందుతున్నది నిజం కాదా? అని ప్రశ్నించారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని ఫంక్షన్‌హాల్‌లో శనివారం నిర్వహించిన గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో హరీశ్‌రావు పాల్గొన్నారు. అనంతరం గజ్వేల్ మండలం ప్రజ్ఞాపూర్‌లో బీఆర్ఎస్ మెదక్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి, నాయకులు వేలేటి రాధాకృష్ణశర్మ, లక్కిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి తదితరులతో హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. 'లక్షలాది ఎకరాలకు సాగునీళ్లు అందించడంలో మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి వెంక్రటామిరెడ్డి కృషి ఎంతో ఉన్నది. కేసీఆర్ పట్టుదలతో కట్టించిన మల్లన్నసాగర్ నుంచే మీరు నేడు ఆగమేఘాల మీద హైదరాబాద్‌కు పైప్‌లైన్ వేస్తున్నారు. హైదరాబాద్ తాగునీటి కోసం మరి మల్లన్నసాగర్ నీళ్లు ఎందుకు తీసుకుపోతున్నరు? దేశంలోనే బెస్ట్ ఆర్అండ్ఆర్ కాలనీని కట్టించింది వెంకట్రామిరెడ్డే. దేశంలోనే ఉత్తమ ప్యాకేజీ ఇచ్చాం. కాంగ్రెస్ హయాంలో కట్టిన పులిచింతల ప్రాజెక్టు నిర్మాణంలో సగమే ఇచ్చారు. లక్షల మందికి తాగు, సాగునీరు అందించి కొత్త వెలుగులు నింపాం. నష్టం వందమందికి జరిగితే లక్షలాది మందికి లాభం చేకూరుతున్నది. ఎకడ నుంచి వచ్చి ఇకడ నుంచి పోటీ చేస్తున్నావ్.. అని వెంకట్రామిరెడ్డిని అంటున్నావు, మరి మలాజిగిరిలో ఎంపీగా నువ్వు పోటీ చేయలేదా? ఉత్తరప్రదేశ్‌లో ప్రజలు ఓడిస్తే రాహుల్‌గాంధీ కేరళలోని వయనాడుకు వెళ్లి పోటీ చేయలేదా? అని నిప్పులు చెరిగారు.

పదవి కోసం తొక్కడం రేవంత్‌కు అలవాటే

పదవి కోసం అందర్నీ తొక్కుకుంటూ రావడం రేవంత్‌రెడ్డికి అలవాటేనని హరీశ్‌రావు విమర్శించారు. అందర్నీ తొకుకుంటూ ఈ స్థాయికి వచ్చిన అంటున్న రేవంత్‌రెడ్డి.. పదవి కోసం ఎవర్నీ అయినా తొకుతాడని మండిపడ్డారు. రాచరిక పాలన అని మమ్మల్ని విమర్శిస్తున్న రేవంత్.. ఆయన ఎన్నడు ప్రజలను కలిశారని నిలదీశారు. మీ పార్టీ నేతలు వీహెచ్, మోతుపల్లికి అపాయింట్‌మెంట్ ఇవ్వలేదని వాళ్లే మీడియాకు చెప్పారని గుర్తుచేశారు. 'మీ నాయకులనే కలువని నువ్వు.. మమ్మల్ని విమర్శించే నైతిక హక్కు ఎక్కడిది?' అని రేవంత్‌రెడ్డిని నిలదీశారు. ఆరోగ్యం బాగాలేకపోయినా ఎర్రటి ఎండలో కేసీఆర్ రైతులను పరామర్శిస్తే.. సాయంత్ర వేళ హాయిగా క్రికెట్ చూస్తూ ఎంజాయ్ చేసింది నువ్వు కాదా? అని రేవంత్‌రెడ్డిని విమర్శించారు.

ఇందిరాగాంధీ మెదక్‌కు ఏం చేశారు?



సీఎం రేవంత్‌రెడ్డి మెదక్‌లో మరోసారి తన మూ ర్ఖత్వాన్ని చాటుకున్నారని, ఇచ్చిన హామీలపై ప్రజలు నిలదీస్తే సమాధానం చెప్పలేక అసహనంతో మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రతిపక్షంలో ఉండగా రాష్ట్రంలో అభివృద్ధి గజ్వేల్, మెదక్ జిల్లాలో మాత్రమే జరిగిందని చెప్పి, ఇప్పుడు ఇంకా అభివృద్ధి కాలేదని తప్పుడు ప్రచారం చేస్తున్నాడని సీఎంపై మండిపడ్డారు. ఇందిరాగాంధీ మెదక్‌కు ఏం చేశారు? మెదక్‌లో కొత్త జిల్లాలు ఏర్పాటు చేశారా? రైల్వేలైన్ తెచ్చారా? అని నిలదీశారు. ఇవన్నీ తెచ్చింది కేసీఆర్ అని చెప్పారు. మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ వంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చింది కేసీఆర్ అని పేర్కొన్నారు. జిల్లాకు మూడు వర్సిటీలు కేసీఆర్ తెచ్చారని వివరించారు. 'మెదక్ జిల్లాలో ఏం అభివృద్ధి జరిగిందో కండ్లు పెద్దవి చేసి చూడు రేవంత్.. లేకపోతే నువ్వొస్తే నేను చూపి స్తా' అని చెప్పారు. మెదక్, సిద్దిపేట జిల్లాలను రద్దు చేస్తా అంటున్న నువ్వు ఈ రోజు మా జిల్లా గురించి మాట్లాడుతావా?' అని నిలదీశారు. సింగూరు జలాలు మెదక్ జిల్లాను తాకాయంటే అంటే అది కేసీఆఆర్ చలవే అని చెప్పారు.

భూమికి జానెడు..ఆవగింజంత మెదడు లేదు!

'రాజకీయాల్లో విలువలు ఉండాలి. ముఖ్యమంత్రి పదవిపై గౌరవంతో నీ ఎత్తు గురించి మాట్లాడటం లేదు. కానీ, నీకు నీ భాషలోనే మాట్లాడితేనే అర్థం అవుతుంది. మాటిమాటికి దూలమోలే పెరిగావ్ అంటున్నావ్.. భూమికి జానెడు ఉన్న నీకు ఆవగింజంత మెదడు కూడా దేవుడు ఇవ్వలేదు.. అని నేననలా? సీఎం పదవిలో ఉండి సిగ్గులేని మాటలు.. మమ్మల్ని విమర్శించినప్పుడు మాకు కూడా విమర్శించే హకు ఉంటది. కానీ మాకు విజ్ఞత ఉంది. అందుకే విమర్శించడం లేదు. సీఎం పదవిలో ఉండి, ఆ స్థాయికి తగ్గట్టుగా మాట్లాడటం లేదు. వ్యక్తిగత దూషణలు చేయడం సరికాదు' అని రేవంత్‌కు హితవు పలికారు. పాలన చేతగాక, అడిగిన ప్రశ్నలకు జవాబు చెప్పడం చేతగాక తన బాడీ షేమింగ్‌పై రేవంత్ వ్యాఖ్యలు చేస్తున్నారని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు.

అబద్ధాలకు ఆసార్ అవార్డు ఇస్తే రేవంత్‌కే..

తెలంగాణ తెచ్చిన ఆ మహానేతపై ఇష్టమొచ్చినట్టు మొరగడాన్ని ప్రజలు గమనిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికలప్పుడు రేవంత్ పిట్టలదొరలా మాట్లాడినట్టే ఇప్పుడూ మాట్లాడి ప్రజలను మభ్యపెట్టొచ్చని అనుకుంటున్నారని తెలిపారు. రేవంత్ మోసాలు ఈ నాలుగున్నర నెలల్లో ప్రజలకు అర్థమయ్యాయని, రేవంత్ ఎన్ని కట్టుకథలు, పిట్టకథలు చెప్పినా ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని హరీశ్‌రావు అన్నారు. అబద్ధాలకు ఆసార్ అవార్డు లాం టిది ఎవరైనా ఇస్తే అది కచ్చితంగా రేవంత్‌కే వస్తుందని ఎద్దేవాచేశారు. 'కారును ఇనుప సామాను కింద అమ్మడం కాదు.. నీ కాంగ్రెస్ పార్టీ చెయ్యి చచ్చుబడటం ఖాయం' అని విమర్శించారు.

మాటమీద నిలబడే నైజం ఉందా?

'డిసెంబర్ 9న రూ.2 లక్షల పంట రుణమాఫీ చేస్తానని చెప్పి చేయలేదని, ఇప్పటికీ రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తున్నదని నీవు కాదా?' అని సీఎం రేవంత్‌రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఇప్పటికీ అమలు చేయలేదని విమర్శించారు. 'కొడంగల్‌లో ఓడిపోతే రాజకీయ సన్యాసం తీసుకుంటా' అని చెప్పావ్.. మాటమీద నిలబడే నైజం నీకు అందా? అని నిలదీశారు. అత్యధిక ఎమ్మెల్యే సీట్లు బీసీలకు ఇచ్చిన పార్టీ బీఆర్ఎస్ అని చెప్పారు. 'బీసీలను, ఎస్సీలను మో సం చేసింది నువ్వు. మైనార్టీల ఓట్లు వేసుకొని గెలిచి మైనార్టీలకు క్యాబినెట్‌లో అవకాశం కల్పించలేదు. మైనార్టీలు క్యాబినెట్‌లో లేకుండా ప్రభుత్వం నడుతున్నది నువ్వే' అని రేవంత్‌పై హరీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులుగా వడగండ్ల వానలుపడి రైతులు తీవ్రంగా నష్టపోతున్నా ప్రభు త్వం పట్టించుకోవడం లేదని హరీశ్‌రావు మండిపడ్డారు. రైతులను మంత్రులు ఎవరూ కలవడం లేదని ఆక్షేపించారు. కేంద్రాల్లో రైతుల పోసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

# ఇక నుంచి అవి నావే.. లావణ్య పోస్ట్ వైరల్



మెగా ఫ్యామిలీలోకి అడుగుపెట్టిన హీరోయిన్ లావణ్య త్రిపాఠి ప్రస్తుతం వివాహ జీవితాన్ని ఆస్వాదిస్తోంది. ప్రస్తుతం ఈమె చేతిలో ఓ తమిళ సినిమా ఉంది. ఇది కాకుండా అయితే కొత్త ప్రాజెక్టులు ఏం ఒప్పుకోవట్లేదు.
దీనిబట్టి చూస్తే సినిమాలకు కొన్నాళ్లు బ్రేక్ ఇస్తుందేమో అనిపిస్తుంది. మరోవైపు ఫొటోషూట్స్‌తో ఎప్పటికప్పుడు అలరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా ఓ పోస్ట్ పెట్టగా, అది వైరల్ అవుతోంది. టఎక్కడో ఉత్తరప్రదేశ్‌లో పుట్టిపెరిగిన లావణ్య త్రిపాఠి.. మిస్ ఉత్తరప్రదేశ్ కిరీటం గెలుచుకుని కాస్త గుర్తింపు తెచ్చుకుంది. 'అందాల రాక్షసి' మూవీతో హీరోయిన్‌గా కెరీర్ మొదలుపెట్టింది. అనంతరం పలు సినిమాలతో హిట్స్ కొట్టినా ఈమెకు అవి ప్లస్ కాలేదని చెప్పొచ్చు. అలా మెగాహీరో వరుణ్ తేజ్‌తో 'మిస్టర్' చేస్తున్న టైంలో ప్రేమలో పడింది. దాదాపు ఏడేళ్లపాటు రిలేషన్ మెంటైన్ చేస్తూ వచ్చారు.
గతేడాది నవంబరులో పెళ్లి చేసుకున్నారు.
మెగాకోడలు లావణ్య ఇప్పుడు ఇన్ స్టాలో ఓ పోస్ట్ పెట్టింది. తనకు అమ్మ చెవిదిద్దులు అంటే చిన్నప్పటి నుంచి చాలా ఇష్టమని, ఇకపై అవి తనవేనని చెబుతూ ఓ పోస్ట్ పెట్టింది. వాటిని ధరించి చీరలో కొన్ని ఫొటోలకు పోజులిచ్చింది. ప్రస్తుతం ఇవి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మెగాఫ్యాన్స్ వీటికి లైకులు కొడుతున్నారు.

# కమల్‌హాసన్ అభిమానులకు డబుల్ బొనాంజా..!



ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో వయస్సుతో సంబంధం లేకుండా సినిమాలు చేస్తూ.. ఏ మాత్రం తగ్గేదేలే అనే ఫార్ములాను పర్‌ఫెక్ట్‌గా అప్లై చేస్తున్న వారి జాబితాలో ముందు వరుసలో ఉంటాడు ఉలగనాయగన్ కమల్‌హాసన్ . ఈ విలక్షణ నటుడు ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో బిజీగా ఉన్నాడని తెలిసిందే.
కమల్ హాసన్ ఖాతాలో ఇండియన్ 2, థగ్ లైఫ్ సినిమాలున్నాయి. మరోవైపు ప్రభాస్ టైటిల్ రోల్‌లో నటిస్తోన్న కల్కి 2898 ఏడీ లో కీ రోల్ కూడా చేస్తున్నాడు కమల్ హాసన్. ఇదిలా ఉంటే కమల్ హాసన్ అభిమానులను ఖుషీ చేసే వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. ఇండియన్ 2 జూన్‌లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నట్టు ఇప్పటికే వార్తలు తెరపైకి వచ్చిన విషయం తెలిసిందే. మరోవైపు కమల్ హాసన్ కీ రోల్ చేస్తున్న కల్కి 2898 ఏడీ కూడా ఇదే నెలలో రాబోతున్నట్టు తెలుస్తోంది.
తాజా టాక్ ప్రకారం ఈ మూవీ జూన్ 20న థియేటర్లలో సందడి చేయనుంది. ఒకవేళ ఇదే నిజమైతే జూన్‌లో ఉలగనాయగన్ అభిమానులకు డబుల్ ఫీస్ట్ పక్కా అయిపోయినట్టేనన్నమాట. మరి ఇక మేకర్స్ నుంచి అధికారిక ప్రకటన రావడమే తరువాయి.
ఇండియన్ 2లో కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. బాబీ సింహా, సిద్దార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ - రెడ్ జియాంట్ మూవీస్ పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ తెరకెక్కిస్తున్న ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.
కమల్ హాసన్ సీక్వెల్‌తోపాటే ఇండియన్ 3 షూటింగ్ కూడా పూర్తి చేశామని చెప్పి అభిమానులు, మూవీ లవర్స్‌ను ఫుల్ ఖుషీ చేస్తున్నాడు. ప్రస్తుతం ఇండియన్ 2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు కొనసాగుతున్నాయని, ఈ పనులు పూర్తయిన వెంటనే ఇండియన్ 3 పోస్ట్ ప్రొడక్షన్ పనులు మొదలుపెట్టనున్నట్టు కూడా కమల్ హాసన్ చెప్పాడు.

# బొమ్మ పడకపాయే.. సమ్మర్ సందడి కరువాయే!



బొమ్మ పడిందని తెలిస్తే ఎన్ని పనులున్నా అభిమానులు థియేటర్లకు పరుగు లంకించకుండా ఉండలేరు. తమ అభిమాన హీరో, హీరోయిన్ సినిమాను అందరి కన్నా ముందుగా చూడాలన్న తాపత్రయం వారిలో ఎన్నడూ తగ్గదు.
ఈ వేసవిలో సినిమాలకు ఉండే ఆదరణ ప్రత్యేకంగా చెప్పుకోవచ్చు. దీన్ని దృష్టిలో ఉంచుకొనే మూవీ మేకర్స్ పోటాపోటీగా సినిమాలను విడుదల చేస్తుంటారు. అయితే ఈసారి వేసవి చిత్రాలు సినీప్రియులు ఆశించినంతగా రావడం లేదు. స్టార్ హీరోలు, డైరెక్టర్లు.. వేసవిలో ప్రత్యేకంగా వినోదం పంచుతారని భావించి భంగపడ్డ అభిమానులే ఎక్కువ. భారీ బడ్జెట్ సినిమాల విడుదల వాయిదా పడటానికి కారణమేంటి..? ఈ వేసవి బొమ్మ విశేషాలేంటి..? చదివేయండి.
ఈ ఏడాది వేసవి కాస్త ముందుగానే వచ్చేసింది. రోజురోజుకీ ఎండలు మండిపోతున్నాయి. స్కూళ్లు, కాలేజీలకు కూడా సెలవులు ప్రకటించేశారు. చదువు, పరీక్షలు, ట్యూషన్ల టెన్షన్ నుంచి పిల్లలు, వాళ్ల తల్లిదండ్రులకు కూడా కాస్త రిలీఫ్ దొరికే చక్కని సమయం. ఇంకేముంది.. వేసవి సెలవుల్లో ఎలా ఎంజాయ్ చేయాలనే ప్లాన్ చేసుకుని రెడీగా ఉన్నారు పిల్లలు.
థియేటర్లు, ఓటీటీల్లో వచ్చే సినిమాలు, వెబ్ సిరీస్‌లను వరుస పెట్టి చూస్తూ ఎంజాయ్ చేయడమే. మరి ఈ వేసవిలో ప్రేక్షకులను అలరించేందుకు పలు సినిమాలు, సిరీస్‌లు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఇక, సంక్రాంతి పండుగ తర్వాత వేసవి మార్కెట్‌పైనే ఇండస్ట్రీ భారీ ఆశలు పెట్టుకుంటుంది. భారీ బడ్జెట్ సినిమాలతోపాటు కాస్త పెద్ద హీరో సినిమాలు వేసవిలో రిలీజ్ చేయడానికి మక్కువ చూపిస్తారు. ఈ సమయంలో అయితే ఓపెనింగ్స్ బాగుంటాయని భావిస్తారు. నిజానికి వేసవిలో విడుదలయ్యే సినిమాలకు వచ్చే ఓపెనింగ్ కలెక్షన్స్ బాగుంటాయి కూడా.
ఈ వేసవి కాస్త భిన్నంగా ఉండబోతున్నది. తెలంగాణలో లోక్‌సభ ఎన్నికలతోపాటు ఏపీలో శాసనసభ, లోక్‌సభ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైన సంగతి తెలిసిందే. తెలుగు రాష్ట్రాల్లో ఎన్నికల హడావుడి షురూ కావడంతో పెద్ద సినిమాలు విడుదల చేయడానికి నిర్మాతలు వెనకడుగు వేస్తున్నారు. అందుకే ఈ వేసవిలో విడుదల కావాల్సిన భారీ బడ్జెట్ సినిమాల రిలీజ్ వాయిదా పడింది. ఏమైనా ఈ వేసవిలో సినీ ప్రేక్షకులకు వినోదం పంచుతామంటూ విడుదలకు సిద్ధమైన సినిమాలేంటో తెలుసుకుందాం..
ప్రతినిధి 2
నారా రోహిత్ హీరోగా తెరకెక్కిన పొలిటికల్ సెటైరికల్ 'ప్రతినిధి-2'. కొన్నాళ్లుగా నారా రోహిత్ సినిమాలకు దూరంగా ఉన్నారు. తాజాగా 'ప్రతినిధి-2' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమాతో జర్నలిస్ట్ మూర్తి దేవగుప్తాపు దర్శకుడిగా పరిచయమవుతున్నారు. ఇటీవల విడుదలైన ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచుతున్నది. ఏప్రిల్ 25న 'ప్రతినిధి-2' సినిమా విడుదలకానున్నది.
మనమే
శర్వానంద్ హీరోగా నటిస్తున్న సినిమా 'మనమే'. ఫ్యామిలీ డ్రామా జోనర్‌లో తెరకెక్కిన ఈ చిత్రంలో కృతిశెట్టి హీరోయిన్‌గా నటించింది. శ్రీరామ్ ఆదిత్య దర్శకత్వం వహించగా, హేషమ్ అబ్దుల్ వహాబ్ సంగీతాన్ని అందించారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై దాసరి టీజీ విశ్వప్రసాద్ 'మనమే' సినిమాను నిర్మించారు. ఇటీవల విడుదలైన టీజర్ సినిమాపై ఆసక్తిని పెంచేలా ఉంది. ఈ సినిమాను ఏప్రిల్ 24న విడుదల చేయనున్నట్టు చిత్రబృందం ప్రకటించింది.
ఆ ఒక్కటీ అడక్కు..
అల్లరి నరేశ్ హీరోగా, ఫరియా అబ్దుల్లా హీరోయిన్‌గా నటించిన సినిమా 'ఆ ఒక్కటీ అడక్కు'. మల్లి అంకం దర్శకుడిగా పరిచయమవుతున్న ఈ సినిమాలో వెన్నెల కిషోర్, వైవా హర్ష కీలకపాత్రలు పోషిస్తున్నారు. చాలాకాలం తర్వాత పూర్తి వినోదాత్మక చిత్రంలో నరేశ్ ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ప్రపంచవ్యాప్తంగా మే 3వ తేదీన ఈ సినిమా విడుదల కానున్నది.
ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. 'ఆ ఒక్కటీ అడక్కు' టైటిల్‌తో రాజేంద్రప్రసాద్ నటించిన సినిమా సూపర్ హిట్ అయ్యింది. దాంతో ఈ సినిమాపై మంచి అంచనాలు ఏర్పడ్డాయి. అయితే, ఆ సినిమాకు ఇది సీక్వెల్ కాదని, అసలు ఆ కథకు ఈ సినిమా కథకు ఎలాంటి సంబంధమూ లేదని దర్శకుడు స్పష్టం చేశారు. అయితే, సినిమా పూర్తి వినోదాత్మకంగా సాగుతుందని తెలుస్తున్నది.
జితేందర్‌రెడ్డి
'ఉయ్యాల జంపాల', 'మజ్ను' వంటి ఫీల్‌గుడ్ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకున్న విరించి వర్మ దర్శకుడిగా తెరకెక్కించిన మరో సినిమా 'జితేందర్‌రెడ్డి'. పొలిటికల్ డ్రామాగా వస్తున్న ఈ సినిమాలో రాకేశ్ వర్రె లీడ్‌రోల్ చేశారు. 1980లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలో సుబ్బరాజు, రవిప్రకాశ్ ముఖ్యపాత్రలు పోషిస్తున్నారు. మే 3న ఈ సినిమా విడుదల చేయడానికి చిత్ర యూనిట్ సన్నాహాలు చేస్తున్నది.
గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి
'మాస్‌కా దాస్' విశ్వక్‌సేన్ హీరోగా నటించిన సినిమా 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి'. డీజే టిల్లు ఫేమ్ నేహా శెట్టి హీరోయిన్‌గా చేస్తున్నది. హీరోయిన్ అంజలి, సాయికుమార్, నాజర్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. బాలీవుడ్ స్టార్ నోరా ఫతేహి స్పెషల్ అప్పియరెన్స్‌తో ప్రేక్షకులను అలరించనున్నది. 'రౌడీ ఫెలో', 'చల్ మోహన రంగ' సినిమాలు తెరకెక్కించిన రైటర్ కృష్ణ చైతన్య.. 'గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి' చిత్రానికి దర్శకత్వం వహించారు.
సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లు సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమా మే 17వ తేదీన థియేటర్లలో విడుదలకు సిద్ధంగా ఉంది. తాజాగా 'గామి' సినిమాతో మంచి హిట్ అందుకున్న విశ్వక్ ఈ సినిమాలో డిఫరెంట్ క్యారెక్టర్‌తో అభిమానులను అలరించనున్నాడు. టీజర్, పాటలు సినిమాపై అంచనాలను పెంచేశాయి.
వీటితోపాటు చిన్న సినిమాలు, డబ్బింగ్ సినిమాలు కూడా వేసవిలో ప్రేక్షకులను అలరించడానికి రెడీగా ఉన్నాయి. ఇక, థియేటర్లలో విడుదలై ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన సినిమాలు సైతం ఓటీటీలోకి వచ్చేస్తున్నాయి. కాగా, పెద్ద హీరోల సినిమాల విడుదల లేకపోవడంతో ఈ వేసవికి టాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద అనుకున్నంత సందడి లేదు.
ఒక పక్క ఎన్నికలు, మరోపక్క ఐపీఎల్ కారణంగా పలు సినిమాల విడుదల వాయిదా పడుతున్నది. పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా నటిస్తున్న మోస్ట్ అవైటెడ్ సినిమా 'కల్కి 2898 ఏడీ'. ఇందులో ప్రభాస్ సరసన బాలీవుడ్ భామ దీపికా పదుకొణె హీరోయిన్‌గా నటిస్తున్నది. బిగ్‌బీ అమితాబ్‌బచ్చన్ ఈ సినిమాలో కీలకపాత్ర పోషిస్తున్నారు. వాస్తవానికి ఈ సినిమాను వేసవిలో విడుదల చేయాలని చిత్ర యూనిట్ భావించింది. అయితే పలు కారణాలతో వాయిదా వేస్తున్నట్టు ప్రకటించింది. ఇక, ఆర్ఆర్ఆర్ వంటి భారీ బ్లాక్ బస్టర్ తర్వాత జూనియర్ ఎన్టీఆర్ నటిస్తున్న సినిమా దేవర. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై భారీ అంచనాలే ఉన్నాయి. అయితే, ఈ సినిమా విడుదల కూడా వాయిదా పడింది.
ఎన్నికల అనంతరం వీటి విడుదల తేదీలు ఖరారయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి.

# నాన్న కోసం ఎంత దూరమైనా..

కార్తికేయ హీరోగా నటిస్తున్న తాజా చిత్రం 'భజే వాయు వేగం'. ప్రశాంత్‌రెడ్డి చంద్రపు దర్శకుడు. యూవీ కాన్సెప్ట్స్ సంస్థ నిర్మిస్తున్నది. శనివారం ఈ సినిమా టీజర్‌ను అగ్ర నటుడు చిరంజీవి 'విశ్వంభర' సెట్‌లో విడుదల చేశారు. ఈ సినిమా టైటిల్‌తో పాటు టీజర్ చాలా ఇంప్రెసివ్‌గా ఉందని, తన అభిమాని..తమ్ముడు లాంటి వాడు అయిన కార్తికేయ నటిస్తున్న ఈ సినిమా విజయం సాధించాలని చిరంజీవి ఆకాంక్షించారు. డ్రగ్స్ కేసు ఇన్వెస్టిగేషన్ నేపథ్యంలో తండ్రీకొడుకుల బంధం ప్రధానంగా టీజర్ ఆకట్టుకుంది. 'ప్రతి ఒక్కరి లైఫ్‌లో ఒకరుంటారు. వారి కోసం ఏం చేయడానికైనా మనం వెనకాడం. నా లైఫ్‌లో అది మా నాన్న' అని కార్తికేయ చెప్పిన డైలాగ్ ఆసక్తిని పెంచింది. యాక్షన్ ఘట్టాలు కూడా ఆకట్టుకున్నాయి. ఐశ్వర్యమీనన్, రాహుల్ టైసన్, తనికెళ్ల భరణి తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: ఆర్.డి.రాజశేఖర్, సంగీతం: రథన్, దర్శకుడు: ప్రశాంత్ రెడ్డి చంద్రపు.



# ముహూర్తం ఖరారైంది



అగ్ర హీరో ఎన్టీఆర్ ప్రస్తుతం పాన్ ఇండియా చిత్రాలు 'దేవర' 'వార్-2' షూటింగ్స్‌తో బిజీగా ఉన్నారు. జూలైలోగా ఈ సినిమాలను పూర్తి చేయబోతున్నారు.
ఈ నేపథ్యంలో 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేయబోతున్న సినిమా ఎప్పుడు మొదలవుతుందోనని అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దాదాపు ఏడాది క్రితమే ఈ సినిమా ప్రకటన వెలువడింది.
ఏప్రిల్‌లో సెట్స్‌మీదకు తీసుకురావాలనుకున్నారు. అయితే ఎన్టీఆర్ 'దేవర' 'వార్-2' చిత్రాలతో బిజీగా ఉండటంతో వాయిదా వేశారు. తాజా సమాచారం ప్రకారం ఆగస్ట్‌లో ఈ చిత్రాన్ని సెట్స్‌మీదకు తీసుకెళ్తారని తెలిసింది. 'కేజీఎఫ్' 'సలార్' తరహాలోనే రెండు భాగాలుగా ఈ చిత్రానికి ప్లాన్ చేస్తున్నారని చెబుతున్నారు. ఎన్టీఆర్ 'దేవర' ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటున్నది. దసరా కానుకగా అక్టోబర్ 10న ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది.

# పైసా వసూల్ సినిమా.. రత్నం



'రత్నం' తన కెరీర్‌లో ఎంతో ప్రత్యేకమైన చిత్రమని, అన్ని కమర్షియల్ హంగులతో మెప్పిస్తుందని చెప్పారు హీరో విశాల్. ఆయన కథానాయకుడిగా హరి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రం ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకురానుంది.
తెలుగులో ఈ చిత్రాన్ని సీహెచ్ సతీష్‌కుమార్, కే రాజ్‌కుమార్ విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో హీరో విశాల్ మాట్లాడుతూ 'నేను సినిమాల పరంగా తొలి నుంచి ప్రయోగాలు, సాహసాలు చేస్తున్నా.
ఈ క్రమంలో ఎన్నోసార్లు గాయపడ్డాను కూడా. అయినా సరే అభిమానులను మెప్పించేందుకు మంచి కథలను ఎంచుకుంటున్నా' అన్నారు. 'రత్నం' సినిమా గురించి చెబుతూ..గతంలో తాను దర్శకుడు హరితో భరణి, పూజ సినిమాలు చేశానని, అవి కమర్షియల్‌గా భారీ విజయాలు సాధించాయని, అదే తరహాలో 'రత్నం' విజయం సాధిస్తుందని విశాల్ నమ్మకం వ్యక్తం చేశారు. "రత్నం' నాశైలి యాక్షన్ ఎంటర్‌టైనర్. ఫ్యామిలీ సెంటిమెంట్ ఉంటుంది. దేవిశ్రీప్రసాద్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. నా కెరీర్‌లో ఓ విభిన్నమైన చిత్రంగా నిలిచిపోతుంది' అన్నారు. ఫ్యామిలీ ఎమోషన్స్‌తో ఈ సినిమా ఆకట్టుకుంటుందని, రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ స్థాయిలో విడుదల చేస్తున్నామని డిస్ట్రిబ్యూటర్ సతీష్ కుమార్ తెలిపారు.

Editor,Printer, Publisher & Owner by **Reddy Shekar**,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48
**SS Printers,** (m) mulugu, mulugu. RNI NO:- TELTEL 02048/2021, **E Mail : teenmaardesk@gmail.com, Cell : 9177108128**